పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham


సంపుటి : 01 సంచిక : 110 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 22-7-2026 పేజీలు 12 వెల 5/-

# నేడు ఢిల్లీకి సీఎం

- మోదీ, అమిత్‌షాతో భేటీ డీలిమిటేషన్, మహిళా బిల్లులపై చర్చలు
- వీటిపై ప్రాంతీయ పార్టీలతో సమన్వయం చేసుకునే బాధ్యత చంద్రబాబుకు అప్పగింత
- దీనిపై చర్చించడానికే హస్తిన పర్యటన
- కేంద్ర మంత్రివర్గ విస్తరణపైనా మంతనాలు!

**అమరావతి, జూలై 21 మీడియా టుడే**

ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్తున్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాతో సమావేశం కానున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రతిష్ఠాత్మకమైన ఈ బిల్లులను ఈసారి ఎలాగైనా ఆమోదింపజేసుకోవాలని బీజేపీ పెద్దలు పట్టుదలతో ఉన్నారు. ఇందుకు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధనపై దృష్టి కేంద్రీకరించారు. ఇందులో భాగంగా ప్రాంతీయ పార్టీలను సమన్వయం చేసే బాధ్యతను చంద్రబాబుకు అప్పగించారు. దీనిపై చర్చించేందుకే ఢిల్లీ పెద్దల ఆహ్వానంపై ఆయన ఢిల్లీ వెళ్తున్నారు. కేంద్ర మంత్రివర్గ విస్తరణపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రధానితో భేటీ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ఆయన్ను సీఎం ఆహ్వానిస్తారు. బుధవారం ఉదయం 7.50కు గన్నవరం విమానాశ్రయం



నుంచి చంద్రబాబు ఢిల్లీ బయల్దేరతారు. అక్కడకు చేరుకున్నాక నేరుగా పార్లమెంటు భవనానికి వెళ్తారు. తన పర్యటనలో ప్రధానిని, అమిత్‌షాను మాత్రమే గాక.. పీయూష్ గోయల్, మనోహర్‌లాల్ ఖట్టర్, సీఆర్ పాటిల్ సహా పలువురు కేంద్ర మంత్రులను కూడా ఆయన కలిసే అవకాశముంది. రాత్రికి అక్కడే బస చేస్తారు. గురువారం ఉదయం 10.20కి అమరావతి తిరిగి బయల్దేరతారు.

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన శివసేన (యూబీటీ)

**ఢిల్లీ, జులై 21 : మీడియా టుడే**



లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయంపై సుప్రీంకోర్టును (ాబజూతీవఎవ జశీబతీ) ఉద్ధవ్ వర్గం ఆశ్రయించింది. షిండే వర్గంలో ఆరుగురు లోక్‌సభ ఎంపీల విలీనానికి లోక్‌సభ స్పీకర్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అత్యవసర పిటిషన్‌ను ఉద్ధవ్ ఠాక్రే వర్గం వేసింది. ఉద్ధవ్ వర్గం పిటిషన్‌ను విచారించేందుకు సమ్మతిని పరిశీలిస్తామని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వెల్లడించింది. ఈ విలీనాన్ని ఆమోదిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఉద్ధవ్ వర్గం విజ్ఞప్తి చేసింది. లోక్‌సభ వర్షాకాల సమావేశాలకు ముందే ఎంపీల విలీనానికి స్పీకర్ ఓం బిర్లా ఆమోదం తెలిపారు. ఎంపీల విలీనంతో లోక్‌సభలో 13 మందికి షిండే వర్గం శివసేన బలం పెరిగింది. కేవలం మూడు స్థానాలకు ఉద్ధవ్ ఠాక్రే (ఖదీు) పార్టీ ఎంపీల సంఖ్య పడిపోయింది. ఎవరికి వ్యతిరేకంగా గెలిచారో వారితోనే విలీనమవడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టులో ఉద్ధవ్ వర్గం వాదనలు వినిపించింది.

# పనిని నిర్లక్ష్యం

# చేస్తే వేటే..!

## మార్చికల్లా ఎడ్యుకేషన్ హబ్ పూర్తి కావాలి

- కాంట్రాక్టర్లు నెలవారీ లక్ష్యంతో పనిచేయాలి
- తెలిసిన వారైనా అలసత్వాన్ని ఉపేక్షించను
- అనుకున్నట్లు చేయకుంటే సిబ్బంది సస్పెన్షనే
- హబ్ అద్భుతమని చెప్పాం.. ఇక్కడేం లేదు
- కొడంగల్ హబ్ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి
- శనివారం లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశం



**వికారాబాద్,జూలై 21: మీడియా టుడే**

కొడంగల్ నియోజకవర్గంలో తాను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎడ్యుకేషనల్ హబ్‌లోని వివిధ విద్యాసంస్థల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ముందు అనుకున్న డెడ్‌లైన్ ప్రకారం 2027 మార్చి కల్లా హబ్‌లోని విద్యాసంస్థల నిర్మాణం పూర్తి కావాల్సిందేనని స్పష్టం చేశారు. అందుకు తగిన విధంగా నెలవారీ లక్ష్యాలు నిర్ణయించుకొని పని చేయాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా పని చేయని వారెవరినైనా వెంటనే సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు చెప్పారు. మంగళవారం ఆయన హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్‌లో వివిధ విద్యా సంస్థల నిర్మాణ పనులను పరిశీలించారు. యంగ్ ఇండియా, ఇంజనీరింగ్, వెటర్నరీ, మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫిజియోథెరపీ కళాశాలల భవన నిర్మాణ పనులను దగ్గరకు వెళ్లి పరిశీలించారు. పనులు నత్తనడకన సాగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇప్పటి వరకు ఒక లెక్క... ఇక మీదట మరో లెక్క. అనుకున్న పని జరగకపోతే ఊరుకోను" అన్నారు. కాగితాలపై నివేదికలు చూపిస్తే సరిపోదని, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించాలని స్పష్టం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు తనకు తెలిసిన వారైనా పని చేయకపోతే ఫలితం అనుభవించక తప్పదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఇరవై ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నానని, దొంగలెవరో, దొరలెవరో ఇట్టే కనిపెట్టేస్తానని చెప్పారు. సకాలంలో పని జరగకపోతే తనకు తెలిసిన వారు తెలవని వారి కిందే లెక్క అని వ్యాఖ్యానించారు. ఎడ్యుకేషనల్ హబ్‌ను ఓ పెద్ద అద్భుతంగా చెప్పుకున్నామని, క్షేత్ర స్థాయిలోఆ పరిస్థితి ఏమీ కనబడటం లేదని మండిపడ్డారు.

# రాహుల్ ధర్నాపై రాజకీయ దుమారం!

- ఇది బీజేపీ, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగేనన్న ఆప్ - తమను రాజకీయ రొచ్చులోకి లాగొద్దన్న సీజేపీ



**న్యూఢిల్లీ, జూలై 21: మీడియా టుడే**

కాక్రోచ్ జనతా పార్టీ 'సంసద్ చలో' కార్యక్రమాన్ని ఢిల్లీ పోలీసులు ఉక్కుపాదంతో అణచివేసిన మర్నాడే ప్రధాని ఇంటి సమీపంలో రాహుల్‌గాంధీ ధర్నా చేసిన సంఘటన తీవ్ర రాజకీయ దుమారానికి కారణమైంది. ఢిల్లీలో ప్రధాన పార్టీలైన ఆమ్‌ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, బీజేపీల మధ్య పరస్పర ఆరోపణలకు వేదికైంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాయని, సీజేపీ ఉద్యమాన్ని బలహీనం చేసేందుకు మోదీ పంపిస్తేనే రాహుల్‌గాంధీ వచ్చి ధర్నాకు కూర్చున్నారని ఆప్ ఆరోపించింది. వాంగ్‌చుక్ సీజేపీతో కలిసి నెల రోజులుగా ధర్నా చేస్తున్నా కేంద్రం పట్టించుకోలేదని గుర్తు చేసింది. రాహుల్ ఏకంగా ప్రధాని ఇంటి ఎదుటే ధర్నా చేయగలిగారని చెప్పింది. ఆయన ధర్నాకు కూర్చున్న గంటలోనే ప్రభుత్వం చర్చలకు రావడం కాంగ్రెస్, బీజేపీల మధ్య జుగల్బందీని తలపిస్తోందని ఆప్ నేత, ఢిల్లీ మాజీ సీఎం ఆతిషి అన్నారు. మరోవైపు, విద్యార్థులపై ప్రభుత్వం దౌర్జన్యం గురించి నిలదీయడానికే తాము ప్రధాని నివాసం వద్దకు వచ్చామని రాహుల్‌గాంధీ ప్రకటించారు. నీట్‌పై ప్రభుత్వంలో జవాబుదారీతనం కొరవడటం, కనీసం పార్లమెంటులో చర్చించేందుకు నిరాకరించడం వల్లే తాము ధర్నాకు దిగాల్సి వచ్చిందన్నారు. బీజేపీ కూడా ఆప్‌ను పట్టించుకోకుండా మాట్లాడింది కానీ పరోక్షంగా ఆప్ ఆరోపణలకు సమాధానం ఇచ్చింది. రాహుల్‌గాంధీ మొదట పార్లమెంటులో నీట్‌పై చర్చను డిమాండ్ చేశారని, ధర్నా దగ్గరకు వచ్చి నీట్‌పై చర్చకు సిద్ధమని తాము చెప్పగానే ఆయన మాట మార్చి విద్యామంత్రి రాజీనామాను కోరుతున్నారని మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. పరోక్షంగా తమకు, కాంగట?ప్రకు మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ లేదని చెప్పారు. మరోపక్క కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు కేంద్రమంత్రి నడ్డాతో సమావేశమై విద్యా సంస్కరణలపై చర్చించారు. విద్యామంత్రి రాజీనామాకు డిమాండ్ చేశారు. ఇదే సందర్భంగా తమకు కాంగ్రెస్ సహా ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని ప్రకటించారు. పరోక్షంగా సీజేపీ నేతలు ఈ రాజకీయ రొచ్చులో తమను దింపొద్దని కాంగ్రెస్, ఆప్‌లకు సందేశమిచ్చారు. ఒకప్పటి మాతృసంస్థ ఆప్‌కు తనకు సంబంధం లేదని దీప్కే ఈ ప్రకటన ద్వారా తేల్చిచెప్పారు.

# నీట్ పేపర్ లీక్ మహాపాపం

- పిల్లలను రెచ్చగొట్టడం సరికాదు
- పేపర్ లీక్ బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షిస్తాం
- ప్రశ్నపత్రాల లీకేజీలు నివారించడం జాతీయ బాధ్యత
- పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలకు విపక్షాలు సహకరించాలి
- ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, జూలై 21: మీడియా టుడే**

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అత్యంత ఘోరమని, మహాపాపమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ బాధ్యులను ప్రభుత్వం ఇప్పటికే కటకటాల్లోకి నెట్టిందని తెలిపారు. నిరసనలు చేపడుతున్న పిల్లలను రెచ్చగొట్టవద్దని, యువతను సరైన మార్గంలో నడిపించే అంశంలో సమాజం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. లీకేజీ బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ సమస్యను నివారించేందుకు పార్టీలకతీతంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రంతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రశ్నపత్రాల లీకేజీలను నివారించడమనేది రాజకీయ అంశం కాదని జాతీయ బాధ్యత అని పేర్కొన్నారు. మంగళ్ మిలన్ పేరిట న్యూఢిల్లీలో మంగళవారం నిర్వహించిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అంశంపై ప్రధాని మోదీ మాట్లాడారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విలేకరులకు వెల్లడించారు.

## ఢిల్లీలో అగ్నిప్రమాదం... ముగ్గురి మృతి


**ఢిల్లీ, జులై 21**



ఢిల్లీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బీకేదత్ కాలనీలోని ఓ నివాస గృహంలో మంగళవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ మహిళతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే ఇంట్లో చిక్కుకున్న మహిళ, ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగింది, షార్ట్ సర్క్యూట్ కారణమా.? లేదా ఇతర కారణాలున్నాయా.? అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన సమయంలో ఇంట్లో మరెవరైనా ఉన్నారా.? అనే విషయాన్ని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ దుర్ఘటనపై స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# 'ఇందిరమ్మ ఇళ్ల'తో సర్కారు కొత్త నాటకం!

- జీహెచ్‌ఎంసీ ఎన్నికల నేపథ్యంలోనే..
- లక్షలాది మంది అర్హులుంటే 7 వేల ఫ్లాట్లకే నోటిఫికేషనా? - ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దోపిడీ
- గతంలో నిర్మించిన ఇళ్లు అర్హులకు ఇవ్వాలి - బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



**హైదరాబాద్, జూలై 21:**

జీహెచ్‌ఎంసీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాటకానికి తెరతీసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆరోపించారు. సర్కారు ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం 'ఆర్థిక దోపిడీ' అని విమర్శించారు. గతంలో నిర్మించిన ఇళ్లను అర్హులైన పేదలకు ఉచితంగా కేటాయించాలని, పాత ఇళ్లు పంపిణీ కాకపోవడంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్) పరిధిలో 24 నియోజకవర్గాల్లో లక్షలాది మంది అర్హులు ఉంటే, కేవలం 7,680 ఫ్లాట్లకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని.. ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.100 రుసుముతో పాటు రూ.10 వేలు ఈఎండీ వసూలు చేయడం దారుణమని విమర్శించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదల నుంచి దాదాపు రూ.1000 కోట్లు వసూలు చేయడానికి కుట్ర పన్నారని.. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పేరుతో చేసిన డిపాజిట్ల దోపిడీని గుర్తు చేస్తోందని చెప్పారు. "గతంలో వైఎస్ హయాంలో జవహర్‌నగర్, పోచారం, చందానగర్, గాజులరామారం టౌన్‌షి?పలతో పాటు కేసీఆర్ ప్రభుత్వంలో భోలక్‌పూర్, జవహర్‌నగర్‌లలో నిర్మించిన వందలాది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఖాళీగా ఉన్నాయి.

మీడియా టుడే
బుధవారం, జూలై 22, 2026

## ఆర్జీఐఏ RGIA (రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం)లో

# ఆహార దుకాణాల నిర్లక్ష్యం - ప్రయాణికుల హక్కులు ఎక్కడ

### ధూళిపాళ సీతారాం - వ్యవస్థాపక అధ్యక్షులు ది సిటిజన్స్ కౌన్సిల్








**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 21:**
రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆర్జీఐఏ(RGIA)లో ఆహార దుకాణాల నిర్వహణపై అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి గణనీయమైన మార్పు కనిపించడం లేదు. ప్రయాణికుల సౌకర్యం కంటే యూజర్ డెవలప్‌మెంట్ ఫీజులు, ఆహార దుకాణాల అద్దెల వసూళ్లపైనే విమానాశ్రయ యాజమాన్యం, అలాగే భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల సంస్థ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(FSSAI) ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు కనిపిస్తోంది అని ది సిటిజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ధూళిపాళ సీతారాం అన్నారు. ఖీూూూ× నిబంధనల ప్రకారం ఆహార దుకాణాలు వినియోగ దారులకు సురక్షితమైన తాగునీటిని ఉచితంగా అందించడం తప్పనిసరి అన్నారు. అయితే ఆర్జీఐఏలోని అనేక ఆహార దుకాణాలు తాగునీరు ఇవ్వకుండా, పక్కనే ఉన్న మరో దుకాణానికి వెళ్లాలని లేదా ఒక నిర్దిష్ట బ్రాండ్‌కు చెందిన ఒక లీటర్ నీటి సీసా కొనుగోలు చేయాలని సూచించడం అత్యంత విచారకరం అని అన్నారు. కేవలం ఒక గ్లాసు నీరు కావాలనుకునే ప్రయాణికులను కూడా ఇలా ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదు. ఇప్పటికే ఆహార పదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ, కనీస వినియోగదారుల హక్కుగా తాగునీటిని అందించకపోవడం లైసెన్స్ నిబంధనల ఉల్లంఘనే. అలాంటి దుకాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? వారి లైసెన్సులను ఎందుకు రద్దు చేయడం లేదు? అని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితిని చూస్తే ప్రయాణికుల ప్రయోజనాల కంటే ఒక నిర్దిష్ట బ్రాండ్‌కు చెందిన ఒక లీటర్ నీటి సీసాల విక్రయాలను ప్రోత్సహించడానికే ఆర్జీఐఏ యాజమాన్యం ఆసక్తి చూపుతున్నట్లుగా అనుమానం కలుగుతోంది. ఆర్జీఐఏ యాజమాన్యం మరియు ఖీూూూ× వెంటనే జోక్యం చేసుకొని అన్ని ఆహార దుకాణాల్లో ఉచిత తాగునీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించేలా చర్యలు తీసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకొని ప్రయాణికుల హక్కులను పరిరక్షించాలి.

# బాలికల విద్యాభివృద్ధికి అందరూ తోడ్పడాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 21**
గ్రామీణ భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థ(వీ ఐ పీ) ఆధ్వర్యంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన బాలికలకు సత్కార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ బాలికల విద్యను ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థలు వారికి అండగా నిలబడి ఉన్నత చదువులకు తోడ్పాటు నివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బాలికల విద్యాభివృద్ధి, ఉన్నత విద్యపై వారిలో మరింత ప్రోత్సాహం కల్పించే లక్ష్యంతో విలేజెస్ ఇన్ పార్ట్‌నర్‌షిప్ గ్రామీణ భాగస్వామ్య సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర స్వామి ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తిలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికల విద్యను ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థినులు కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం విద్యార్థుల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతూ కవిత వంటి విజేతలను స్ఫూర్తిగా తీసుకుని మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం నుంచి పదో తరగతిలో తెలుగు మాధ్యమంలో అత్యధిక మార్కులు సాధించిన 15 మంది విద్యార్థినులను సత్కరించారు. వారికి ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు, మొక్కలు అందజేశారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థినుల తల్లిదండ్రులు, సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా వి ఐ పి స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో ఉన్నత చదువులు చదువుకుని తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన కవిత అనే అమ్మాయి ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, విలేజెస్ ఇన్ పార్ట్‌నర్‌షిప్ వ్యవస్థాపకులు నాగేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ధర్మారెడ్డి కాల్వలోకి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు వేముల వీరేశం కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 21**
:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ధర్మారెడ్డి కాలువ జీరో పాయింట్ వద్ద నుండి దిగువ ప్రాంతాలకు సాగునీటిని విడుదల చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ,భువనగిరి నకిరేకల్ నియోజకవర్గాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ధర్మారెడ్డి కాలువ ద్వారా నేడు నీటిని విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతంలో పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాలువ పనులను వేగవంతంగా పూర్తి చేశామని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాలువల ఆధునీకరణ చేపట్టి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ఈ ప్రాంత ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధర్మారెడ్డి కాలువ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు సాగునీటిని అందించడం సంతోషకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఈ పనులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేశామని తెలిపారు. గతంలో నీళ్లు,నిధులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు ధర్మారెడ్డి కాలువపూర్తవడంతో ఈ నీళ్ల ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందుతోందని పేర్కొన్నారు.ప్రజలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 21**
:భువనగిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో భువనగిరి నుండి టేకులసోమారం వయా నమాత్‌పల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.గత 25 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నమాత్‌పల్లి గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ బస్సు సర్వీసు ఏర్పాటు కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. టేకులసోమారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభంతో విద్యార్థులు సకాలంలో పాఠశాలకు చేరుకునే అవకాశం కలిగిందని,గ్రామ ప్రజలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం స్వయంగా ఆర్టీసీ బస్సును నడిపి ప్రారంభోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం భువనగిరి నుండి టేకులసోమారం వరకు బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో మమేకమయ్యారు.ఈ నూతన బస్సు సర్వీసు ద్వారా మార్గ మధ్యంలోని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సకాలంలో రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ, మండల,గ్రామ ప్రజాప్రతినిధులు,ఆర్టీసీ డిఎం సురేష్,ఉపాధ్యాయులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామ చెయ్యాలి

### -యువతపై లాటిచార్జీని తీవ్రంగా ఖండిస్తున్నాం

### -గుండు వెంకటనర్సు- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 21**
:కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ తన పదవికి వెంటనే రాజీనామ చెయ్యాలని,ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు యువతపై నిన్న జరిగిన లాటిచార్జీని తీవ్రంగా ఖండిస్తున్నామని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు.మంగళవారం మోత్కూర్ లో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల్లో అవినీతి, ప్రశ్నపత్రాల్లో లీకేజీలు నియమాకాల్లో అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామ చెయ్యాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థి యువజన సంఘాలు నిర్వహించిన నిరసనపై ఢిల్లీ పోలీసులు లాఠిచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.జంతర్ మంతర్ నుండి పార్లమెంట్ వరకు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న నిరసన కారులను అడ్డుకొని బలప్రయోగానికి పాల్పడటం ప్రజాస్వామ్య హక్కులపై దాడిచేయడమేనని విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పరీక్షల్లో జరుగుతున్న అవినీతి, ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల లక్షలాది మంది విద్యార్థులు నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చెయ్యాలని, ఆత్మహత్య చేసుకున్న నీట్ అభ్యర్థులందరికి కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యావ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాద్యులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,కురిమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూలీల అడ్డాకు అండగా కిచ్చెన్న




**బాలాపూర్ మండల్ (మీడియా టుడే రిపోర్టర్) జూలై 21 న్యూస్**
మంత్రాల చెరువు పక్కన ఖాళీ స్థలంలో బసకు చర్యలు -- రూ.5ల మధ్యాహ్న భోజన పథకానికి హామీపేదరికం నుంచి బయటపడాలన్నా, సమాజంలో గుర్తింపు పొందాలన్నా, ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నా విద్య ఒక్కటే మార్గమని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) అన్నారు. పిల్లలను తప్పకుండా చదివించి మంచి భవిష్యత్తు కల్పించాలని రోజువారీ కూలీలు, కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.జీహెచ్ఎంసీ ప్రశాంతి హిల్స్ 58వ డివిజన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా వద్ద విశాల్ మార్ట్ పక్కనున్న రైతు బజార్ ఖాళీగా ఉండటంతో, అక్కడ అడ్డా కూలీలు, వలస కార్మికులు కూర్చునేందుకు, బస చేసేందుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నేత సామిడి గోపాల్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా క్షేత్ర పర్యటన చేపట్టిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బాలాపూర్ మంత్రాల చెరువు సమీపంలోని ఖాళీ రైతు బజార్‌ను పరిశీలించి, వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చిన కార్మికులు పనికి వెళ్లే వరకు అక్కడ తాత్కాలికంగా బస చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి సూచించారు.అదేవిధంగా రోజువారీ కూలీల కోసం రూ.5లకే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడంతో పాటు, రైతులు మరియు పేద ప్రజలు తమ కూరగాయలను విక్రయించుకునేందుకు ఈ ప్రాంగణాన్ని వినియోగించేలా చర్యలు చేపడతామని కిచ్చెన్న హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ నాయకులు, అడ్డా కూలీలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువు పునరుద్ధరణ వేగవంతం

### దుర్గం చెరువు పునరుద్ధరణ చర్యల సమీక్ష



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 21:**
చెరువు నీటి నాణ్యతను మెరుగుపర చడానికి మరియు దాని నిర్వహణను పర్యవేక్షించడానికి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సిఎంసి, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, టిజిఐఐసి మరియు ఇరిగేషన్ అండ్ సిఎడి అధికారులతో కలిసి దుర్గం చెరువును తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా, కమిషనర్ ఈ క్రింది ఆదేశాలు జారీ చేశారు:(1) :టిజిఐఐసి పరిధిలోని ఎస్‌టిపి అవుట్‌లెట్ల నుండి విడుదలయ్యే నీరు శుద్ధి చేసిన నీరా లేక శుద్ధి చేయని మురుగునీరా అని నిర్ధారించుకోవడానికి, తెలంగాణ పిసిబి నమూనాలను సేకరించాలి.(2): దుర్గం చెరువులోకి శుద్ధి చేయని మురుగునీటి ప్రవాహాన్ని టిజిఐఐసి తక్షణమే నిలిపివేయాలి.(3): రాహేజా మరియు హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్‌డఎస్‌బి చెరువుపై తేలుతున్న చెత్త మరియు నాచును తొలగించాలి.లి(4): మాదాపూర్ సర్కిల్ అధికారులు ఈ రాత్రిలోగా చెరువు నుండి తొలగించిన తేలియాడే చెత్తను తొలగించి, తరలించాలి.(5): టెండర్ ప్రక్రియ ఖరారయ్యే వరకు చెరువు తీర నిర్వహణ కోసం స్వయం సహాయక బృందాల (ాం+) సభ్యుల ద్వారా చెరువు ప్రవేశ రుసుమును వసూలు చేయాలి.

## డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో SIR సమీక్ష సమావేశం నిర్వహణ



**బాలాపూర్ మండలం (మీడియాటుడే రిపోర్టర్) జూలై 21 న్యూస్**
డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో కొనసాగుతున్న SIR (Special Intensive Revision) కార్యక్రమం సమీక్షలో భాగంగా ఈ రోజు డివిజన్‌కు చెందిన లిబూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T)లితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్. ధనరాజ్ గౌడ్ పాల్గొని, SIR కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి ఓటరు వివరాల నమోదు మరియు సవరణ ప్రక్రియలో BLA\T చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో SIR డివిజన్ ఇన్‌చార్జ్ నవారు మల్లారెడ్డితో పాటు స్థానిక BLA\T పాల్గొని, SIR ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించి, చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణపై చర్చించారు.

## నూతన డివిజన్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన KLR



**లాపూర్ మండలం, జూలై 21 (మీడియా టుడే):**
మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (KLR) నూతనంగా నియమితులైన 17 మంది డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ప్రతి డివిజన్ అధ్యక్షుడు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. డివిజన్ అధ్యక్షుల ఎంపికలో అవకాశం రాని ఆశావహులు ఎలాంటి నిరాశకు గురికావద్దని, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో అనేక కీలక, నామినేటెడ్ పదవులు భర్తీ చేసే అవకాశం ఉందని ఖూ= తెలిపారు. అర్హత, సేవలను గుర్తించి వారికి కూడా తగిన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 3 వరకు కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (ాా×=) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాలు ప్రతి అర్హుడైన ఓటరికి చేరేలా చర్యలు తీసుకోవాలని నూతన అధ్యక్షులను కోరారు. దీూాలు, దీూాలు, కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేసి నిజమైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అలాగే డివిజన్ స్థాయిలో పార్టీ కమిటీలను చురుకుగా పనిచేసే కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించి, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని ఖూ= పిలుపునిచ్చారు.

## డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ నియామకం



**బాలాపూర్ మండల్ ( మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 21 న్యూస్**
డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ నియమితులయ్యారు. పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్ఠానం ఈ నియామకాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు

# కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే బర్త్‌డే వేడుకలు మల్లంపల్లిలో ఘనంగా నిర్వహించిన పార్టీ నాయకులు

జేడీ మల్లంపల్లి జూలై 21 (మీడియా టుడే )



మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు నేతృత్వంలో ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 84వ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖర్గేకు నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నాయకుడిగా, AICC అధ్యక్షుడిగా ఖర్గే సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమని నాయకులు పేర్కొన్నారు. కర్ణాటకలోని గుల్బర్గాలో ఒక విద్యార్థి నాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి దేశ రాజకీయాల్లో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న తీరును కొనియాడుతూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ అంకం సురేష్, జిల్లా హెల్త్ & మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ చారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిట్టి రెడ్డి రామ్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు మేకల ప్రశాంత్, వనమా శ్రీనివాస్, గుత్తూరు తండా గ్రామ అధ్యక్షుడు జోష్, కక్కెర్ల సాంబయ్య, గొల్లెన సారంగం, కొంగరి నరేందర్, మహమ్మద్ మోసిన్, రాజశేఖర్, అంకం మహేందర్ తో పాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యసాయి ఆగ్రో రైస్ మిల్‌లో భారీ అవకతవకలు

**రూ.7.17 కోట్ల విలువైన 3,029.960 మెట్రిక్ టన్నుల ధాన్యం గల్లంతు**

**యజమానిపై ఈసీ చట్టం కింద 6-ఏ కేసు నమోదు**

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 21



మెదక్ జిల్లా కుల్చారం మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ఆగ్రో రైస్ మిల్ ఇండస్ట్రీస్‌లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం, జూలై 20న సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం, జిల్లా పౌర సరఫరాల అధికారి, అసిస్టెంట్ పౌర సరఫరాల అధికారి, సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా ఖరీఫ్ 2025--26 సీజన్‌కు సంబంధించిన 3,029.960 మెట్రిక్ టన్నుల ధాన్యం (75,749 బస్తాలు) నిల్వల్లో లేకపోవడం గుర్తించారు. ఈ ధాన్యం విలువ సుమారు రూ.7,17,79,752.40గా అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో రైస్ మిల్ యజమాని డి. శ్రీనివాస్‌పై ఎస్సెన్షియల్ కమోడిటీస్ చట్టం--1955 (ఈసీ యాక్ట్) కింద సెక్షన్ 6-ఏ ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల కోసం జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద ఒక ప్రకటనలో తెలిపారు.

## నోట్ బుక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ను ఆహ్వానించిన జూపల్లి సురేష్

మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన జూపల్లి సంపత్ జ్ఞాపకార్థం గ్రామంలోని పాఠశాలలో నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను హైదరాబాదులో జూపల్లి సురేష్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొత్త రాములు, సీనియర్ నాయకులు జంకల ఎల్లేష్ యాదవ్, పెద్దగొల్ల కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గజం వంశీ,బుద్ధి శ్రీశైలం,సాప మహేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా దయ్యాల కుమారస్వామి

మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:



భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించిన యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుండ గణేష్ కి,బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లుకి, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డికి, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, మండల నాయకత్వానికి,పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి.

## బిజేవైఎం జిల్లా అధ్యక్షులుగా నియామకమైన దయ్యాల కుమారస్వామిని సన్మానించిన బిజెపి నాయకులు

మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దయ్యాల కుమారస్వామి బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా కుమారస్వామిని ఆత్మకూరు(ఎం),మోత్కూర్, మోటకొండూర్ మండలాలకు చెందిన భారతీయ జనతా పార్టీ మండల వివిధ శ్రేణుల నాయకులు శాలువాలు కప్పి,స్వీట్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల శేఖర్ రెడ్డి, మోటకొండూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యెల్లాల శ్రీధర్ రెడ్డి, మోత్కూర్ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు బీమిడి తిరుమల్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నాగం సత్తిరెడ్డి, గుజ్జ సతీష్ గుప్తా,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రేపాక గ్రామంలో వన మహోత్సవం

మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రేపాక గ్రామం మంగళవారం రోజు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఫిట్టింగ్ ప్లాంటింగ్ పనులను ప్రారంభించి పనులలో పాల్గొన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ బండ శ్రీనివాస్,ఉపసర్పంచ్ ఏనుతుల భాస్కర్,వార్డు మెంబర్లు,గ్రామపం చాయతీ సెక్రెటరీ,ఆశ కార్యకర్త,వి బి కే, ఫీల్డ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, నాయకులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

# దివ్యాంగుని పెన్షన్ డబ్బుతో మోడల్ స్కూల్ రోడ్డుకు మరమ్మతులు

**-ఎన్నిసార్లు వార్తలు వచ్చినాపట్టించుకోని నాయకులు సయ్యద్ భాయ్ ఆవేదన**




మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 21

:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని లక్కారం మోడల్ స్కూల్ రోడ్డు చాలా కాలంగా గుంతలమయంగా మారి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆటో డ్రైవర్లు,స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు వార్తాపత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సయ్యద్ భాయ్ తనకు వచ్చే పెన్షన్ డబ్బుతో స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టారు. గుంతలను మట్టితో నింపించి,రోడ్డును లెవెలింగ్ చేయించి విద్యార్థులు, వాహనదారులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ భాయ్ మాట్లాడుతూ,ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రజాప్రతి నిధుల బాధ్యత,ఎన్నిసార్లు వార్తలు వచ్చినా స్పందించకపోవడం బాధాకరం. కనీసం పిల్లలు పాఠశాలకు వెళ్లే ఈ రహదారినైనా శాశ్వతంగా నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. నా వంతు సామాజిక బాధ్యతగా ఈ చిన్న సహాయం చేశాను అనితెలిపారు. స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఆటో డ్రైవర్లు సయ్యద్ భాయ్ సేవాభావాన్ని అభినందిస్తూ, మోడల్ స్కూల్ రోడ్డును సీసీ రోడ్డుగా లేదా బీటీ రోడ్డుగా శాశ్వతంగా నిర్మించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. వర్షాకాలంలో ఈ రహదారి మరింత దెబ్బతింటోందని, ప్రమాదాలు జరగకముందే శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో రహదారి భద్రతను మరింత సమర్థవంతంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 21

మంగళవారం రాష్ట్ర రహదారులు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జిల్లాల్లో రహదారి భద్రతకు సంబంధించిన చర్యలు, సుప్రీంకోర్టు కమిటీ ఆదేశాల అమలు పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారులు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రోడ్లు & భవనాల శాఖ, పోలీసు శాఖ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సమన్వయంతో రహదారి భద్రతా చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారుల వెంట భారీ వాహనాలు, ట్రక్కులు పార్కింగ్ చేయవద్దని సూచించారు. నిర్దేశిత ప్రాంతాలు మినహా ఎక్కడా వాహనాలు పార్కింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై ఆక్రమణలు ఉండకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు అధికారులు, పోలీసులు, జాతీయ రహదారుల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే జాతీయ రహదారుల వెంట పోలీస్, రవాణా శాఖ అధికారుల పెట్రోలింగ్ వాహనాలు ఎప్పుడూ పెట్రోలింగ్ చేసేలా చూడాలని సూచించారు. ఆ వాహనంలో అత్యవసర సేవలు అందించే సామాగ్రి అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తమ జిల్లా పరిధిలో అన్ని ఆసుపత్రుల వివరాలు, ట్రామా కేర్ సెంటర్ల వివరాలు మ్యాపింగ్ చేసి అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని జిల్లాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారి భద్రతపై సుప్రీంకోర్టు కమిటీ ఆదేశాల అమలుపై రేపటిలోగా పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రహదారులపై అక్రమ ఆక్రమణల తొలగింపు, పార్కింగ్ నిషేధిత ప్రాంతాల అమలు, రోడ్డు భద్రతా తనిఖీలు, సమర్థవంతమైన పహారా, తదితర అంశాలపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లా హైవేస్ టాస్క్‌ఫోర్స్ను మరింత చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసి, అక్రమ ఆక్రమణల జాబితాను సిద్ధం చేసి తొలగింపు చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో రోడ్లు & భవనాల శాఖ ఈఈ పరిమళ, డిటిఓ సురేష్,తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం పాలకుర్తి రిజర్వాయర్:సిపిఎం



జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే జూలై 21:

రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పాలకుర్తి మండలంలోని చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి ఏండ్లు గడుస్తున్న నేటికీ అసంపూర్తిగానే మిగిలాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. మంగళవారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి రిజర్వాయర్ పనులను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో కొంత నిర్మాణం చేపట్టి అసంపూర్తిగానే వదిలేశారని,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం మాటలతోనే పబ్బం గడుపుతున్నారని,గత ఎన్నికల సందర్భంగా అనేక బహిరంగ సభలలో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేసి పాలకుర్తి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే చెప్పారని,నిర్మాణ పనులు నత్తనడకన నడవడానికి కారణం పాలకుల నిర్లక్ష్యమే అని,రిజర్వాయర్ల నిర్మాణం ఓట్ల రాజకీయంగా మారుతూ ప్రభుత్వాలు కాలం నిలదీస్తున్నాయని,గత ప్రభుత్వం గండిపెట్టి నీరు నిల్వ లేకుండా చేయడం వల్ల రైతుల పంటలు పండించుకోలేక అవస్థలు పడుతున్నారని,రిజర్వాయర్ పనులు నత్తనడకన సాగుతున్నాయని,గత సంవత్సరం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ సందర్శించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని, దానివల్ల ప్రభుత్వం ఆర్భాటం చేసి పూర్తి చేస్తామని ప్రచారాలకే పరిమితమైనారని,ఇట్టి రిజర్వాయర్ నిర్మాణం కొరకు పూర్తి కావడానికి నిర్ణీత సమయం కేటాయించి ప్రతి సంవత్సరం రైతులు రెండు పంటలు పండించుకుంటే వారని, చెరువులో నీరు లేకపోవడం వల్ల పొలాలలో ముళ్ల కంపల మొలిసి చెరువు అంత అరణ్యం లాగా తయారయిందని,చెరువు కట్టను తొలగించడం వల్ల రైతంగం, బాటసారులు, పుత్రిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా రిజర్వాయర్ పనులు పూర్తిచేసి రైతాంగానికి నీరు అందించాలని, లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో రైతాంగాన్ని ఏకం చేసి ఆందోళన పోరాటాలు దశలవారీగా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు,బచ్చు శ్రీలత, కే శ్రీను, జి నరసయ్య, జి కత్తమ్మ, పి ఎల్లయ్య, బి గజేందర్, ఎల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చిన్నారుల పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఐటీడీఏ పీవో బి. రాహుల్ - ఇక్రిశాట -నంగిగా బృందంతో సమావేశం**

**- పోషకాహార లోప నివారణకు పైలట్ ప్రాజెక్టుపై చర్చ**



భద్రాచలం,జూలై 21(మీడియా టుడే):

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపీఎస్, ప్రాథమిక, ఎంపీపీ, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందిస్తున్నామని, ముఖ్యంగా గిరిజన గ్రామాల చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో ఇక్రిశాట్ --నంగిగా సంస్థ ప్రతినిధుల బృందంతో సమావేశమైన ఆయన, గిరిజన ప్రాంతాల్లో అమలవుతున్న విద్య, పోషకాహార కార్యక్రమాలను వివరించారు. గిరిజన మహిళల స్వయం ఉపాధికి భద్రగిరి మార్ట్ ద్వారా మార్కెట్ కల్పిస్తున్నామని, అక్కడ విక్రయిస్తున్న సేంద్రియ ఉత్పత్తులు, మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు విశేష ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. ఈ బిస్కెట్లు ప్రధానమంత్రి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రస్తావనకు రావడంతో అంతర్జాతీయ స్థాయిలో కూడా డిమాండ్ పెరిగిందని పేర్కొన్నారు. దుమ్ముగూడెం, చర్ల, అశ్వారావుపేట వంటి మారుమూల మండలాల్లోని జీపీఎస్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించే అవకాశాలను పరిశీలించాలని, తృణధాన్యాల ఆధారిత పోషకాహారంపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ఏడు నుంచి పది సంవత్సరాల వయస్సు గల గిరిజన చిన్నారులకు పోషకాహారం అందించేందుకు పైలట్ ప్రాజెక్టు అమలు చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా పోషక విలువలు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని, రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక పోషకాహారం అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. భద్రాచలంలోని న్యూట్రిషన్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించి అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తామని తెలిపారు. సమావేశంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, ఏడీఎంహెచ్‌వో సైదులు, భద్రాచలం ఇన్‌ఛార్జి ఎంఈఓ రమ,ప్రతినిధులు డాక్టర్ నేడు మాసన్ స్వామి కన్నా, రూపా బెనర్జీ, జూడి థామస్, అభినవ్ ఎం.సి. తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి సిపిఎం డిమాండ్



మీడియా టుడే వలిగొండ జూలై. :21

నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ పై బాధ్యత వహిస్తూకేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న ఢిల్లీ జంతర్మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పాశవికంగా దాడి చేస్తూ బాష్పవాయు గోళాలు, రబ్బర్ బుల్లెట్లు, ప్రయోగిస్తూ దాడి చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికీ 19 సార్లు పరీక్ష పత్రాలు లీకయ్యాయని దీన్ని బట్టి చూస్తే కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్యారంగం పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని అర్థం చేసుకోవచ్చన్నారు నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ వ్యవహారంలో మనస్తాపంతో 19 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని విద్యార్థి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నీట్ కుంభకోణంపై సమగ్రమైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి ఉద్యమకారులపై బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు చర్యలను అర్థం చేసుకోవచ్చని ఇప్పటికైనా వెంటనే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండె కిష్టయ్య, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు శీలం ఇందిర, కర్నాటి మత్స్య రాణి, కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, ద్యాసబోయిన యాదగిరి, చేగూరి నరసింహ, పెద్దబోయిన భీమరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువకులపై పోలీసులు జరిపిన లాఠీ చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**నీట్ పేపర్ లీక్ తో పాటు దేశవ్యాప్తంగా పరీక్షల్లో జరుగుతున్న అవకతవకలకు**

**బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి సీపీఐ(ఎం) డిమాండ్**



**మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:**
నీట్ (NEET) పరీక్ష పేపర్ లీకేజీ అవకతవకలపై సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువకులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, బట్టుపల్లి అనురాధలు అన్నారు. నీట్ పేపర్ లీక్ తో పాటు దేశవ్యాప్తంగా పరీక్షల్లో జరుగుతున్న అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణం తమ పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ (ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో విద్యార్థులు, యువకులపై జరిగిన లాఠీ చార్జిని నిరసిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో " నిరసన " కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి డాక్టర్లుగా ఈ దేశంలోని ప్రజలకు సేవ చేయడానికి, వైద్యం అందించడానికి తొలి మెట్టైనా నీటి పరీక్ష లక్షలాది మంది విద్యార్థులు రాస్తే బీజేపీ మోడీ ప్రభుత్వంలో పేపర్ లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారి ప్రాణాలను తీస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా నీట్ పరీక్షల వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. వరుస పేపర్ లీకేజీలకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. మరోపక్క కేంద్ర ప్రభుత్వ అసమర్థతను వ్యతిరేకిస్తూ శాంతియుత ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు, యువకులపై అమానుషంగా లాఠీచార్జి చేసి, బాష్పవాయువు (టియర్ గ్యాస్) ప్రయోగించి గాయపరిచిన పోలీసు అధికారులపై, పోలీసుల పైన కఠిన చర్యలు తీసుకోవాలిని కోరారు. మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాల్సింది పోయి పోలీసు బలగాలతో అణచివేయాలని చూడటం అప్రజాస్వామికమని విమర్శించారు. మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేకసార్లు పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు జరిగాయని దీనివల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పైన ప్రజలు తిరుగుబాటు చేయాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థుల న్యాయమైన పోరాటానికి సిపిఐ(ఎం) ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, బొలగాని జయరాములు, రాగీర్ కిష్టయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనీల్, సీపీఐ(ఎం) భువనగిరి పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య , నారాయణపురం మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల నర్సింహ, భువనగిరి మండల పార్టీ కమిటీ సభ్యులు మోటె ఎల్లయ్య, టౌన్ కమిటీ సభ్యులు వల్దాసు అంజయ్య, పార్టీ సభ్యులు వి. రాంబాబు, మాయ రాణి , గంధమల్ల బాలమణి, కొత్త లలిత, అంబటి లలిత, మన్నె రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్లరేపాక గ్రామ పంచాయతీ పరిధిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి



**మీడియా టుడే వలిగొండ జూలై : 21**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి నిర్వహణపై అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రస్తుతం గ్రామంలో ఇంకా 13 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఫైనల్ స్టేజ్ లో పూర్తికావల్సి ఉందని గుర్తించి, లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే కాంట్రాక్టర్లు, మేస్త్రీలతో మాట్లాడి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం లేదా ఏవైనా అవకతవకలు జరిగినట్లు తేలితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను తనిఖీ చేసి, ఎల్లప్పుడూ నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కమ్యూనిటీ సోక్ పిట్ శాంక్షన్ అయినందున త్వరతగతిన పనులు పూర్తి చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ, మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిమాణాన్ని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోగా, భోజనం నాణ్యత మరియు పరిమాణంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో సోక్‌పిట్ల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను గుర్తించి, సంబంధిత సిబ్బందికివెంటనే కూలీలను సమీకరించిపనులను ప్రారం భించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్- నినో ప్రభావంతో ప్రపం చ వ్యాప్తంగా వర్షపా తం తగ్గుతున్న నేపథ్యంలో నీటి సంరక్షణ అత్యంత అవసరమని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో వర్షపు నీటి సంరక్షణ చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.కె. రసూల్, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ టి. అశోక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో మెదక్ జిల్లా ఖ్యాతి జాతీయస్థాయికి ఎదగాలి

**పోచారం అభయారణ్యంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, డి ఎఫ్ ఓ జోజి,**

**జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ గంగాల, హవేలీఘన్పూర్ తాహసిల్దార్ సింధు రేణుక డిపిఆర్ఓ రామచంద్ర రాజు.**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 21**
మెదక్ జిల్లాలో గల పర్యాటక, చారిత్రాత్మక వారసత్వ, ఆధ్యాత్మిక మరియు అభయారణ్యాలతో పర్యాటక సర్క్యూట్ రూపొందించడం జరుగుతుంది. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్స్ శవంతి గుప్తా, భువన్ ల బృందం గత ఐదు రోజులుగా కొనసాగిన పలు పర్యాటక ప్రదేశాల సందర్శన ముగింపు తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. సూచనలు సలహాలు,తెలంగాణ టూరిజం (పర్యాటక మరియు సాంస్కృతిక) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, గారి ప్రత్యేక చొరవ మెదక్ శాసనసభ్యులు, మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక శ్రద్ధ, ప్రజా ప్రతినిధులు సహకారంతో పర్యాటక స్ఫూర్తితో ముందుకు

**పర్యాటక రంగంలో మెదక్ జిల్లా విశేష ఖ్యాతి .**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

సోమవారం రాత్రి పోచారం అభయారణ్యంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు,మంత్రి జూపల్లి కృష్ణారావు. సూచనలు సలహాలు,తెలంగాణ టూరిజం (పర్యాటక మరియు సాంస్కృతిక) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, గారి ప్రత్యేక చొరవ , మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు , మైనంపల్లి రోహిత్ రావు , ప్రత్యేక దృష్టితో ప్రజా ప్రతినిధులు సహకరించిన తీరు మరువలేనిదని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. మెదక్ జిల్లాలోని పర్యాటక సుందర ప్రకృతి రమణీయ వాతావరణానికి ప్రసిద్ధి చెందిన పోచారం అభయా రణ్యంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంప్ ఫైర్ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలోని పర్యాటక, చారిత్రాత్మక వారసత్వ ఆధ్యాత్మిక అభయారణ్యాలతో ఒక సర్క్యూట్ రూపొందిస్తున్నట్టు తెలిపారు .రాష్ట్రంలో పర్యాటక రంగ పర్యాటకశాఖ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో జిల్లాలో ఉన్న చారిత్రాత్మక ఆధ్యాత్మిక వారసత్వ కట్టడాలతో పాటుగా మెదక్ కు తల మాణికమైన పోచారం అభయారణ్యంప్రాంతాలను అభివృద్ధిపరిచి పర్యాటక రంగంలో మెదక్ జిల్లాకు విశేష గుర్తింపులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీసుకురావడానికి కృషి ప్రయత్నంలో భాగంగా గత ఐదు రోజులుగా జిల్లాలోని అనేక ప్రాంతాలను జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్స్ శవంతి గుప్తా, భువన్ ల బృందం ఖిలాకోట, బారాకమాన్ మెట్ల బాయి ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం టేక్మాల్ తుంబరేశ్వరాలయం, వెల్దుర్తి కళాతోరణం నరసాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ , పెద్ద శంకరంపేట పాపన్నపేట వెంకట్రావుపేట చెన్నంపేట గ్రామాలలో కోటలు, చిన్న శంకరంపేట లో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ముత్యాల కు రంధ్రాలు పెట్టే వాటిని,పర్యాటక ప్రదేశాల సందర్శన ముగింపు దశకు చేరుకున్నట్లు తెలిపారు. డీఎఫ్ఓ జోజి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ గంగాల, హవేలీ ఘనపూర్ తాహసిల్దార్ సింధు రేణుక , ఈడియం సందీప్, అధికారులు పాల్గొని ప్రకృతి అందాలను ఆస్వాదించారు. క్యాంప్ ఫైర్ చుట్టూ సమావేశమైన అధికారులు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి, పోచారం అభయారణ్యాన్ని మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై పరస్పరం చర్చించారు. ప్రకృతి ఒడిలో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆహ్లాదాన్ని పంచడంతో పాటు పరస్పర సమన్వయాన్ని పెంపొందించేందుకు దోహదపడిందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోచారం అభయారణ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి అడవుల పరిశుభ్రతను కాపాడాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో డీజేలకు అనుమతి లేదు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. శ్రీకాంత్ గౌడ్**



గరిడేపల్లి మండల కేంద్రంలో శుభకార్యాలు, ఊరేగింపులు, బహిరంగ సభలు, పండుగల సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై కఠిన నిబంధనలు అమల్లో ఉన్నాయని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి డీజేలు నిర్వహిస్తే సంబంధిత యజమానులు, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలంలోని డీజే యజమానులను ఇప్పటికే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. చట్టాన్ని గౌరవిస్తూ పోలీసు శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని వారికి అవగాహన కల్పించామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే అవకాశం ఉన్న నేపథ్యంలో డీజే యజమానులను బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. మైక్ వినియోగానికి సంబంధించి చట్టబద్ధమైన అనుమతి తప్పనిసరిగా పోలీసు శాఖ నుంచి తీసుకోవాలని ఎస్సై స్పష్టం చేశారు. అయితే డీజే సౌండ్ సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతులు లేవని, శుభకార్యాలు, వివాహ వేడుకలు, ఊరేగింపులు, మతపరమైన కార్యక్రమాలు, రాజకీయ బహిరంగ సభలు లేదా ఇతర వేడుకలలో డీజేలు వినియోగించరాదని ఆయన పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించి అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. "చట్టం అందరికీ సమానమే. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి డీజేలు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం." అని ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి. కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. అని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం



**మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంగళవారం రోజు ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశం ఏర్పాటు చేసిన వివరాలు గురించి తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఈ కేవైసీనీ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రతి డీలరు తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి రేషన్ కార్డు దారుడు మీ కార్డులో పెండింగ్లో ఉన్న వారు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూడల రోశయ్య, జిల్లా కార్యదర్శి సీత సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ అశోక్ , మండల ప్రధాన కార్యదర్శి గ్యార ఎల్లయ్య , సీనియర్ డీలర్లు సముద్రాల బిక్షపతి , వంగరి శివకుమార్ , కట్ట రామ్ రెడ్డి , నమిలే నర్సింగరావు , కందుల శ్రీకాంత్ , చౌడబోయిన దశరథ , గంధమల్ల ఐలయ్య , మామిడల నర్సింహులు , శరత్ , ఈరాసరపు వెంకటేష్ , విక్టోరియా,రమ,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపహాడ్ సర్పంచ్ చిన్నం బీరప్ప 5000వేల రూపాయల ఆర్థిక సాయం

**మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు శాసనసభనియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో ఇటీవల ఉప్పలపహాడ్ లో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆకుల సత్తమ్మ కుటుంబ సభ్యుల్ని మంగళవారం రోజు సర్పంచ్ చిన్నం బీరప్ప పరామర్శించి 5000వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. సత్తమ్మ మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భవిష్యత్ లో సత్తమ్మ కుటుంబానికి అన్నీ రకాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల బిక్షపతి, మాజీ సర్పంచ్ ఆకుల సరిత, లగ్గాని బాలరాజు, లగ్గాని పెద్ద బాలరాజు, లోడే ఇస్తారి,తాళ్లపల్లి రాములు, లగ్గాని రమేష్, ఆకుల యాకు, కడకంచి ఆంజనేయులు, ఆకుల లక్ష్మయ్య, ఆకుల బాలకృష్ణ, మహమ్మద్ ఇక్బాల్, గంధమాల శ్రీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి తీగల అశోక్, తదితరులు పాల్గొని సత్తమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# డుక్ డుక్ డుక్ తుక్ తుక్ తుక్




**కోదాడ, జూలై 21 (మీడియా టుడే)-:**
నిబంధనలకు విరుద్ధంగా బైకుల సైలెన్సర్లు మార్చి అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వాహనాలపై కోదాడ పట్టణ, కోదాడ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. బుల్లెట్ బైక్ సీజ్ చేసిన 41 మేడిఫైడ్ సైలెన్సర్లను మంగళవారం పోలీసులు రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. కోదాడ పట్టణంలోని రంగ థియేటర్ చౌరస్తాలో జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మితిమీరిన శబ్దాలు చేస్తూ ప్రజలకు ముఖ్యంగా వృద్ధులు, రోగులు, చిన్న పిల్లలకు ఇబ్బంది కలిగిస్తే చటపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, పట్టణ సీఐ శివశంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి**



**జగదేవ్‌పూర్, జూలై 21 (మీడియా టుడే):**
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జగదేవ్‌పూర్ మండల ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్పంచ్ జ్యోతి మహేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ తాగునీరు, సాగునీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు నీటి అవసరం తక్కువగా ఉండే సిరిధాన్యాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు సూచించారు. గ్రామాల్లో వర్షపు నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోర్‌బావుల రీచార్జ్ నిర్మాణాలు చేపట్టి ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మహిపాల్, బాలమణి, గ్రామ కార్యదర్శి రేఖ, టెక్నికల్ అసిస్టెంట్ బాలకృష్ణ, ఏఈ, ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు గ్రామస్థులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఆశాడి ఉత్సవాల ఆహ్వానం



**మర్కూక్ జూలై 21(మీడియా టూ డే )**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం భవానంతపూర్ లో తెలంగాణ పండరీపురం గా పేరుగాంచిన పాండురంగ ఆశ్రమంలో చారిత్రక ఆశాడి ఉత్సవాలు ఈనెల 24, 25 ,26ఎ తేదీలలో జరుగుతున్న సందర్భంగా భక్తోత్సవముగా జరిగే ఆషాడి ఉత్సవాలకు విచ్చేయాలని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ను భావానందపూర్ గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్ , ఆదరాసుపల్లి శశిధర్ శర్మ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ఈనెల 25వ తేదీ ఏకాదశి రోజు శ్రీ పాండురంగ ఆశ్రమాన్ని సందర్శిస్తారని తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణలో సింగరేణి మరో ముందడుగు

## - మణుగూరు ఓసీపీలో భారీ స్థాయిలో మొక్కల పెంపకం




**మణుగూరు,జూలై 21(మీడియా టుడే):** భారత ప్రభుత్వం చేపట్టిన "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు (ఎంఎన్‌జీఓసీపీ)లో మంగళవారం భారీ స్థాయిలో మొక్కల నాటకం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడం, భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సింగరేణి సంస్థ ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో సుమారు 550 మంది అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కాంట్రాక్టు కార్మికులు, మహిళా ఉద్యోగులు, సేవా సమితి సభ్యులు, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని 10 వేల మొక్కలను నాటారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇస్తూ గనుల పరిసర ప్రాంతాలను హరితవనాలుగా తీర్చిదిద్దే దిశగా నిరంతరం చర్యలు చేపడుతోంది. గనుల ప్రభావాన్ని తగ్గించేందుకు విస్తృత స్థాయిలో హరితీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ మొక్కలను నాటి వదిలేయకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని అధికారులు సూచించారు.

# ప్రభుత్వ భూమి 261 ఆక్రమణపై సమగ్ర విచారణ జరపాలి

## జిల్లా కలెక్టర్‌కు గుమ్మడిదల పురపాలక సంఘం వినతి

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, జూలై 21.** గుమ్మడిదల మండలం అన్నారం గ్రామం సర్వే నెం. 261లో ఉన్న ప్రభుత్వ భూమిని అనోరా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ అక్రమంగా ఆక్రమించిందనే ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించాలని గుమ్మడిదల పురపాలక సంఘం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు కలిసి ఈ ఫిర్యాదును అందజేశారు,వినతిపత్రంలో సర్వే నెం. 261కు సంబంధించిన భూమిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి జిల్లా సర్వే శాఖ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక పద్ధతులతో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి అసలు హద్దులను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. విచారణలో ప్రభుత్వ భూమిపై అక్రమ ఆక్రమణ జరిగినట్లు తేలితే, సంబంధిత వ్యక్తులు లేదా సంస్థపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు ఆక్రమణలను తొలగించి భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని కోరారు. ఆక్రమణలకు సహకరించిన అధికారులు లేదా ఇతరుల పాత్ర ఉన్నట్లు తేలితే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వ భూములకు హద్దురాళ్లు ఏర్పాటు చేయడం, ఫెన్సింగ్ వంటి రక్షణ చర్యలు చేపట్టాలని కూడా సూచించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ వినతిపత్రాన్ని సమర్పిస్తున్నామని గుమ్మడిదల పురపాలక సంఘం పేర్కొంది. నిష్పాక్షిక విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి, చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరింది.



# నీట్ లీకేజీకి కారకుడైన "కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి " ఎస్ఎఫ్ఐ

## జంతర్ మంతర్ వద్ద లాఠీచార్జ్‌ను ఖండిస్తూ నిజామాబాద్ లో ఎస్ఎఫ్ఐ ర్యాలీ .



**మీడియా టుడే :నిజామాబాద్ జిల్లా : (జులై 21)** నిజామాబాద్ జిల్లా, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) అఖిల భారత కమిటీ పిలుపు మేరకు ఈరోజు స్థానిక ఎల్లమ్మ గుట్ట చౌరస్తా లో ఎస్ఎఫ్ఐ, ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ, ఢిల్లీ లిజంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ , నాయకత్వంపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం తీవ్రంగా ఎస్ఎఫ్ఐ ఖండిస్తూ ప్రధాన డిమాండ్లు తెలిపారు. నీట్ పరీక్షల లీకేజీకి బాధ్యుడైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లి వెంటనే రాజీనామా చేయాలి. 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని ఆరోపించారు. నీట్ పరీక్ష వైఫల్యంతో ఇప్పటికే 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా కేంద్రం స్పందించకపోవడం బాధాకరం. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ - ఎన్ టి ఏ, ను వెంటనే రద్దులి చేయాలి. కేంద్రం అమలు చేస్తున్న విద్యా కేంద్రీకరణ విధానాలు, నూతన జాతీయ విద్యా విధానం వల్లే పరీక్షల లీకేజీలు జరుగుతున్నా యన్నారు. లాఠీచార్జ్ చేసిన వారిపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలి.కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడం మానుకోవాలి."భవిష్యత్తులో సమాజాన్ని కాపాడాల్సిన డాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే ఇది ప్రభుత్వ వైఫల్యమే" అని విగ్నేష్ పేర్కొన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర కేబినెట్ నుండి ప్రధాని మోడీ వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, నగర అధ్యక్షులు అజాద్, జిల్లా నాయకులు అక్షయ్, రాహుల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలు సాగు చేయండి

## వరి తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి: వ్యవసాయ అధికారి



**మర్కూక్ జూలై 21(మీడియా టూ డే )** సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలం నరసన్నపేట గ్రామంలో రైతుల కు ఎల్‌నినో ప్రభావం పై మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము మాట్లాడుతూ ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. అధిక నీటి అవసరమున్న వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో పండే పత్తి కంది పెసర మినుము జొన్న సజ్జ మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. నీటిని పొదుపుగా వాడాలని వ్యవసాయ శాఖ సూచనలు పాటించి నష్టాలను తగ్గించుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల్ నర్సయ్య, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, పంచాయతీ సెక్రెటరీ సతీష్ కుమార్,వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు సవరణ ప్రక్రియపై విఠల్ రెడ్డి సమీక్ష



**లోకేశ్వరం జూలై 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** : లోకేశ్వరం మండలం రాజురా గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి పరిశీలించారు. గ్రామంలో ఇప్పటివరకు 97 శాతం ప్రక్రియ పూర్తైందని, మిగిలిన 3 శాతం కూడా త్వరలో పూర్తి చేస్తామని సర్పంచ్ శ్యామల తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో మాట్లాడి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గడ్‌చందా గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనేత సుధాకర్ ఇటీవల షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో గాయపడగా, మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# తెలంగాణలో ఈఎస్ఐ సేవల విస్తరణకు చర్యలు వేగవంతం చేయాలి

## ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్‌ను కలిసిన ఎంపీ రఘునందన్ రావు




**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, జూలై 21.** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఢిల్లీలోని ఈఎస్ఐసీ (జూ×జ) ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ శ్రీ అశోక్ కుమార్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణలో ఉద్యోగులకు అందుతున్న ఈఎస్ఐ సేవల విస్తరణకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రామచంద్రాపురంలోని ఈఎస్ఐ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ఈఎస్ఐసీ ఆధీనంలోకి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో ఉద్యోగులు, కార్మికులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ వివరించారు. అదేవిధంగా పారిశ్రామిక ప్రాంతంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరులో ఈఎస్ఐసీ సబ్ రీజినల్ ఆఫీస్ (ా=ా)ను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాలయం ఏర్పాటు ద్వారా మెదక్, సంగారెడ్డి, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమలు, కార్మికులు, ఈఎస్ఐ లబ్ధిదారులకు పరిపాలనా సేవలు మరింత వేగంగా అందుతాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో ఈఎస్ఐ సేవలను మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు కోరగా, సంబంధిత అంశాలను సానుకూలంగా పరిశీలిస్తామని ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

# మరికోల్ తాండకు మూడవ బహుమతి




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 21)** సర్ (స్పెషల్ ఇంటెన్సవ్ రెవిషన్) కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లాలోని వంగూర్ మండలం రంగాపూర్ తండా పరిధిలోని మరికొల్ తండాల్లోని 37వ పోలింగ్ బూత్ కి మండల స్థాయిలో 3వ బహుమతి రావడం జరిగింది ఈ సందర్భంగా బిఎల్ ఏ ను టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ యొక్క పోలింగ్ బూత్ కి బిఎల్ఏ అండగా ఉండి అహర్నిశలుగా శ్రమించిన కెతావత్ సురేష్ రాథోడ్ ని ఘనంగా సన్మానించి 2000/- రూపాయలు నగదు బహుమతిని మరియు ప్రశంసాల పత్రాన్ని ఎమ్మెల్యే అందించారు.

# అమ్రాబాద్ మండలం బ్రహ్మగిరి (దోమలపెంట) గ్రామంలో మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే.



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 21):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మంగళవారం ఉదయం బ్రహ్మగిరి (దోమలపెంట) గ్రామంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. స్థానిక నాయకులు,అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీసిన ఎమ్మెల్యే, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, వెంటనే విద్యాశాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడి విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, విద్యా మరియు వైద్య సేవల మెరుగుదల ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

# నేడు భైంసాలో జిల్లా ఎస్పీ ప్రజావాణి



**భైంసా జూలై 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం ఉదయం 10 గంటలకు భైంసా క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నారు. సమస్యలు ఉన్న ప్రజలు సంబంధిత ఆధారాలతో హాజరై తమ ఫిర్యాదులను నేరుగా జిల్లా ఎస్పీకి అందజేయాలని పోలీసు శాఖ కోరింది.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మర్కూక్ జూలై 21(మీడియా టూ డే )** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకారంతో, మర్కుక్ మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి చొరవతో కర్కపట్ల గ్రామానికి చెందిన బింగి సత్యనారాయణకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 60,000 చెక్కునుమండల బిజెపి జనరల్ సెక్రెటరీ పాల మహేందర్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎల్‌నినో ఎఫెక్ట్.. నీటి పొదుపే రైతుకు రక్ష!



**జగదేవ్‌పూర్, జూలై 20 (మీడియా టుడే):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశమున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి సుదర్శన్‌రెడ్డి సూచించారు. అలీరాజ్‌పేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టిన ముందస్తు చర్యలను వివరించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. పంటల వైవిధ్యీకరణ చేపట్టడంతో పాటు వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్‌పాండ్లు నిర్మించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. నీటి వినియోగంలో పొదుపు పాటిస్తే వర్షాభావ పరిస్థితులను అధిగమించవచ్చన్నారు. సర్పంచ్ ఎల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కృషి సఖీలు, వివిధ శాఖల అధికారులు, కృషి అనుభవ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం శ్రీశైలం సున్నిపెంట బస్సు సౌకర్యం కల్పించాలని కోరిన ఎమ్మెల్యే.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 21):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండల పరిధిలోని సున్నిపెంట--బ్రహ్మగిరి (దోమలపెంట) మధ్య ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు. బ్రహ్మగిరి (దోమలపెంట) గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రాథమిక, ఉన్నత విద్య కోసం ప్రతిరోజూ సున్నిపెంటకు వెళ్లి చదువుకుంటున్నారని అయితే, సరైన ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మంగళవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి,సున్నిపెంట--బ్రహ్మగిరి (దోమలపెంట) మార్గంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉపయోగపడేలా సహకరించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ మార్గంలో త్వరితగతిన ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభించాలని కోరారు.

# చిన్ననాటి మిత్రుడు వంగ రఘు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన చిన్ననాటి మీత్రులు



**మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ఆనంతారం గ్రామం హిందీ పండితులైన వంగ వీర రఘు రంగారెడ్డి జిల్లా చెంగిచెర్లో మృతదేవానికి పూలమాల లేసి నివాళులు అర్పించిన చిన్ననాటి మిత్రులు గడ్డం సిద్ధులు ముదిరాజ్, బైరి. విశ్వనాథం గౌడ్,నందా దీపం బుమ లింగం, నందా దీపం వెంకటేష్,నాగు శ్రీధర్ రావు, కోకల శ్రీనివాస్,దూడల దశరథ,మారుపాక రాజిరెడ్డి, చల్ల సోమిరెడ్డి, చిలుకూరి రవీందర్ రెడ్డి, తిప్పారపు రాములు,తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ డాగ్ స్క్వాడ్‌కు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**నిర్మల్ జులై 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



తెలంగాణ పోలీసు ఇంటెలిజెన్స్ విభాగం విడుదల చేసిన 2026 తొలి అర్ధవార్షిక సేవా నివేదికలో నిర్మల్ జిల్లా పోలీసు శునక దళం (డాగ్ స్క్వాడ్) అత్యుత్తమ పనితీరుకు రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందింది. హత్య, దొంగతనం, అనుమానాస్పద మృతి, ఆలయ చోరీ, మాదకద్రవ్యాల కేసుల దర్యాప్తులో శునకాలు యామి, జెస్సీ, బోల్ట్ కీలక ఆధారాలను గుర్తించి కేసుల ఛేదనలో విశేష సేవలు అందించాయి. ఈ సందర్భంగా డాగ్ హ్యాండ్లర్లు ఏఆర్పీసీలు జి. పరమేశ్వర్, కె. శ్రీనివాస్, జి. సాయేందర్‌లను జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల, ఐపీఎస్ ప్రశంసాపత్రాలతో సత్కరించారు. శునక దళం సేవలు నేరాల దర్యాప్తులో ఎంతో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు

# ప్రజా భద్రతే లక్ష్యం -పోలీసింగ్‌లో ప్రజల భాగస్వామ్యమే విజయానికి మూలం

## -సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 21 :**
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మంగళవారం ఇల్లందకుంట మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల అవగాహన, రోడ్డు భద్రత, పోలీసింగ్ బలోపేతానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట ఇల్లందకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా నిఘా వ్యవస్థను ప్రారంభించిన సీపీ, గ్రామాల్లో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. నేటి మొక్కలే రేపటి తరాలకు జీవనాధారమని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అత్యవసర పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు ముద్రించిన ఎగ్జామ్ ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యతో పాటు భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా స్థానిక ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసిన సీపీ, హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పోలీస్–ప్రజల సమన్వయంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో మాదకద్రవ్యాలు, జూదం, సైబర్ మోసాలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్, ఇల్లందుకుంట ఎస్సై ఎం. క్రాంతికుమార్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకం

**చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలి**

**సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి.**




**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 21 :**
డ్రగ్స్, గంజాయి వంటి మాధకద్రవ్యాలు, సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి విద్యార్థులకు సూచించారుమంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచర్ల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు డ్రగ్స్ వలన కలుగు దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు,రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మవద్దని సూచించారు. ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్లు ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగించడం, మైనర్లు వాహనాలు నడపకుండా ఉండడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు, నైతిక విలువలు, చట్టాల పట్ల గౌరవం మరియు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును విజయవంతంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా తోడ్పడగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ రాహుల్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే లాఠీచార్జీనా విద్యార్థుల గొంతు నొక్కేయాలనుకుంటున్నారా

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీ చార్జింగ్ ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ నిరసన.




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 21):**
ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీని ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పటంలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి, యువజన సంఘాలపై పోలీసులు జరిపిన దాటిన వార్త వివరంగా ఖండించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ప్రశ్నించే విద్యార్థులపై ప్రభుత్వం పోలీసు బలగాలను ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం, లాఠీచార్జీలతో ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. దేశంలో 2014 నుండి ఇప్పటి వరకు సుమారు 152 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొంటూ, వరుస పేపర్ లీకేజీలు దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుని, ఎన్నో ఆశలతో పరీక్షలకు హాజరవుతుంటే, ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2026 నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఘటనగా పేర్కొంటూ, పరీక్షల పారదర్శకతను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో విద్యార్థి, యువజన సంఘాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ నుండి పార్లమెంట్ వైపు శాంతియుతంగా చేపట్టిన నిరసన ప్రదర్శనను పోలీసులు అడ్డుకొని లాఠీచార్జీ చేయడం, పలువురు విద్యార్థి నాయకులను గాయపరచడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని అన్నారు. ప్రశ్నించే ప్రతి గొంతును బలవంతంగా అణచిఏయాలని ప్రయత్నించడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “గాయాలు శరీరానికే సంకల్పానికి కాదు. లాఠీలతో ఉద్యమాలను ఆపలేరు. విద్య హక్కు కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏఐఎస్ఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుంది” అని స్పష్టం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రశ్నలకు సమాధానం లాఠీచార్జీ కాదని, పేపర్ లీకేజీలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా సమితి సభ్యులు మధు, ఫన్నీ, అర్జున్, చరణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేయాలి

**ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలి- ఇందిరమ్మ ఇండ్లలో స్థాయిల వారీగా పురోగతి ఉండాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ఏఈలు, ఎంపీడీఓలు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే, జూలై 21**
జిల్లావ్యాప్తంగా నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తెలంగాణ జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పై హౌసింగ్ ఏఈలు, ఎంపీడీఓలు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు తగ్గుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలు, పంటల సాగు, తాగునీరు, భూగర్భ జలాల వృద్ధి కోసం వర్షం నీటిని ఒడిసి పట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జలసిరి కింద జల సంరక్షణ కోసం చేపట్టనున్న పనులు, లాభాలపై టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇంకుడు గుంతలు, పంట కుంటలు (ఫామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్), బోరు బావుల రీచార్జ్ పనులు జిల్లాలోని మున్సిపాలిటీలు, అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టి.. పూర్తి చేయాలని ఆదేశించారు. ఫాం పాండ్స్ తో రైతుల పొలాల్లో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, ఎన్నో లాభాలు ఉన్నాయని తెలియజేస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఫాం పాండ్స్, బోర్ వెల్స్ రీచార్జ్ పనులు చేసుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వ, ప్రజల బోర్ వెల్స్ రీచార్జ్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. బోర్ వెల్స్ రీచార్జ్ తో భూగర్భ జలాలు పెరిగి నీటి ఇబ్బందులు దూరమవుతాయనే విషయాన్ని తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే నీటి వృథాను అరికట్టాలని పేర్కొన్నారు. **క్షేత్రస్థాయిలో సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలి** క్షేత్రస్థాయిలో సమగ్ర ప్రణాళిక రూపొందించుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, ఇప్పటివరకు ప్రారంభమైన నిర్మాణాలు, వివిధ దశల్లో ఉన్న ఇండ్లు, పూర్తయిన ఇండ్ల వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. రెండో దశలో మంజూరు చేయాల్సిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి చేపడుతున్న ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను ఆరా తీశారు. మొదటి దశలో మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ సామగ్రి తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ, వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ప్రతి మండలంలో ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. స్పష్టమైన కార్యాచరణ, ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తి చేసుకుంటే కలిగే లాభాలపై లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. గుడిసెలు, రేకుల షెడ్లలో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, అధికారులు ఉన్నారు.

# భూగర్భ జలాల సంరక్షణకు ఫామ్ పాండ్‌లు అత్యంత ఉపయోగం

## కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా కుంటాల మండలం జూలై 21, 2026 (మీడియా టుడే)**
నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మంగళవారం కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని తాగునీటి వసతి, విద్యుత్, టెలికాం సేవలు, ఇతర మౌలిక సదుపాయాలపై స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉన్న నేపథ్యంలో గ్రామపంచాయతీ తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపితే వెంటనే నూతన బోరుబావి మంజూరు చేస్తామని తెలిపారు. బోరుబావి ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని, ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల సంరక్షణకు ఫామ్ పాండ్‌లు అత్యంత ఉపయోగకరమని పేర్కొన్న కలెక్టర్, ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పాండ్ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని రైతు ఏర్పాటు చేసిన ఫామ్ పాండ్‌ను పరిశీలించి, ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రైతులతో పాటు కొత్తగా ముందుకు వస్తున్న రైతులను అభినందించారు. గ్రామంలో మరిన్ని ఫామ్ పాండ్‌లు ఏర్పాటయ్యేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలో టెలికాం సేవల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూగర్భ జలాల పరిరక్షణలో ప్రతి గ్రామస్థుడు భాగస్వామి కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీపీఓ శ్రీనివాస్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, సర్పంచ్ శివాజీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగు విస్తరణతో రైతులకు స్థిరమైన ఆదాయం

## - ఆయిల్ పామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల.



**భద్రాద్రి కొత్తగూడెం,జులై 21 (మీడియా టుడే):**
ములకలపల్లి మండలంలో మంగళవారం నిర్వహించిన ఆయిల్ పామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ, గోదావరి జలాల వినియోగంపై రైతులకు దిశానిర్దేశం చేశారు. మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో వర్షపాతం తగ్గిన నేపథ్యంలో బోర్లపై ఆధారపడి వరి సాగు చేయకుండా తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. పెసర, మినుము, కంది, అలసంద వంటి పప్పుధాన్యాలతో పాటు పత్తిలో అంతర పంటల సాగు రైతులకు అదనపు ఆదాయాన్ని అందిస్తుందని వివరించారు. ములకలపల్లి మండలంలో ప్రస్తుతం 8 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, మరో 10 వేల ఎకరాలకు విస్తరిస్తే వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని మంత్రి ప్రకటించారు. ఆయిల్ పామ్‌తో పాటు మునగ వంటి పంటలను అంతర పంటలుగా సాగు చేస్తే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు. ప్రతి రైతు తన పొలంలో ఫామ్‌పాండ్ నిర్మించుకొని వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి రైతులు సహకరిస్తే ప్రతి పొలానికి గోదావరి నీరు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 90 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, ఈ ఏడాది మరో 15 వేల ఎకరాల్లో సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల సమన్వయంతో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆత్మనిర్భర్ మిషన్ అపరాల కార్యక్రమంలో భాగంగా కంది, మినుము విత్తనాలను 50 శాతం రాయితీపై రైతులకు మంత్రి, జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, ఆయిల్ పామ్ సంస్థ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మీడియా టుడే

బుధవారం, జూలై 22, 2026

# చోరీ కేసులో నిందితుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

## ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్

మీడియా టుడే ఖమ్మం ఆర్సి



ఖమ్మం: నిందితుడు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తాళం వేసి ఉన్న ఇళ్లను ముందుగానే గుర్తించి, వాటి లొకేషన్‌ను తన సెల్‌ఫోన్‌లో సేవ్ చేసుకొని, రాత్రి సమయంలో రుద్రంకోట లోని ఓ ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులను చోరీ చేసిన కేసులో నిందితుడు లంజపల్లి శేఖర్ అలియాస్ టోనీ (31)అనే ఆటో డ్రైవర్ చర్చి కాంపౌండ్ ఖమ్మం లో నివాసముంటున్నాడు.స్వస్థలం ముత్తారం గ్రామం,ముదిగొండ మండలం, శేఖర్ అలియాస్ టోనీ నీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. దొంగతనాలకు ఉపయెగించే 04 యు ఎ 6914 నంబరు గల బజాజ్ డీజిల్ ఆటోను, 31.263 గ్రాముల బంగారు స్వాతిహారం, 9.530 గ్రాముల బంగారు జూకాలు, మాటీలు, ఒక మోటరోలా ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్, ఒక వివో సెల్‌ఫోన్, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గతంలో ఖమ్మం అర్బన్, కొనిజర్ల, చింతకాని, రఘునాథపాలెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు ఇంటి దొంగతనాలు, గొలుసు లాక్కెళ్లిన కేసుల్లో కూడా తన ప్రమేయం ఉన్నట్లు అంగీకరించాడని,నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం 2 వ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచడం జరిగినదని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లను విడిచి బయటకు వెళ్లే సమయంలో తలుపులకు నాణ్యమైన తాళాలు వేయడం, సమీప బంధువులు లేదా పొరుగువారికి సమాచారం ఇవ్వడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని అర్బన్ సీఐ భాను ప్రకాష్‌సూచించారు.

# కుబీర్‌కు అంబులెన్స్ కావాలి

## తెలంగాణ ఉద్యమకారుడు, సోషల్ వర్కర్ కొత్తూరు శంకర్ డిమాండ్

కుబీర్ జూలై 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:



కుబీర్ మండల కేంద్రానికి అత్యవసర వైద్య సేవల కోసం వెంటనే ప్రభుత్వ అంబులెన్స్‌ను కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుడు, సోషల్ వర్కర్ కొత్తూరు శంకర్ డిమాండ్ చేశారు. మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమయానికి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు, గర్భిణీలు, ప్రమాద బాధితులు ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శవ ధర్నా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పోలీసులు తనను ప్రివెంటివ్ కస్టడీలోకి తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా అడ్డుకోవడం బాధాకరమని ఆయన అన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కుబీర్ మండలానికి వెంటనే ఒక 108 అంబులెన్స్ లేదా ప్రభుత్వ అంబులెన్స్‌ను కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే నెరవేర్చకపోతే ప్రజలతో కలిసి శవ ధర్నా సహా మరిన్ని ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కొత్తూరు శంకర్ హెచ్చరించారు. మండల ప్రజల ప్రాణ రక్షణ దృష్ట్యా అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సార్ పై అవగాహన కార్యక్రమం

జగిత్యాల మీడియా టుడే

జూలై 21



కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ. ముకేష్ కన్నా ఆధ్వర్యంలో ాx= కార్యక్రమం పై అవగాహన "వాల్ పోస్టర్ "ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం పై కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో సార్ కార్యక్రమం పై వాల్ పోస్టర్ రూపొందించడం అభినందనీయమని ఓటు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న వారు తమ ఫోను నుండి 1 9 5 0 నెంబర్ కు ECI అని టైప్ చేసి స్పేస్ ఇచ్చి ఓటర్ ఐడి కార్డు నెంబర్ను సెండ్ చేస్తే వారి యొక్క సమాచారం తెలుస్తుందని ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి -శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు కొత్తమోహన్,గట్టు సతీష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దుమాల రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దయల శరత్, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు దేవనపల్లి రాజేందర్, కార్యదర్శి నాగభూషణం,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పులి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ చెరువుల అభివృద్ధిపై హైడ్రా కమిషనర్‌తో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చర్చ

- నీటి నిల్వ సామర్థ్యం, పునరావాసం, సుందరీకరణపై కీలక సూచనలు

- త్వరలో రామంతపూర్ చిన్న చెరువు, నాచారం ఎర్రగుంట చెరువుల అభివృద్ధి పనులు



ఉప్పల్, జూలై 21 (మీడియా టుడే ప్రతినిధి):

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల హైడ్రా చేపట్టిన ఉప్పల్ నల్లచెరువు, రామంతపూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ నగర్ చెరువు, కాప్రా చెరువుల అభివృద్ధి పనులపై మాజీ శాసనసభ్యుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో సమావేశమై చర్చించారు.ఈ సందర్భంగా చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెంపు, సరిహద్దుల పరిరక్షణ, టీడీఆర్ కేటాయింపులు, గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల పునరావాసం, సుందరీకరణ పనులపై మాజీ ఎమ్మెల్యేగా, ఇంజనీర్‌గా తన సూచనలు అందజేశారు. వాటిని కమిషనర్ సానుకూలంగా స్వీకరించినట్లు తెలిపారు.అలాగే త్వరలోనే రామంతపూర్ చిన్న చెరువు, నాచారం ఎర్రగుంట చెరువుల అభివృద్ధి పనులను కూడా చేపట్టనున్నట్లు హైడ్రా కమిషనర్ తనకు తెలియజేశారని ప్రభాకర్ పేర్కొన్నారు.చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా ఉండేందుకు ఎగువ ప్రాంతాల్లోనే మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం చేపట్టాలని హైడ్రా కమిషనర్‌ను ప్రభాకర్ కోరారు. దీంతో చెరువుల పరిరక్షణతో పాటు పర్యావరణ సమతుల్యత కూడా మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ -బ్లాక్‌స్పాట్లలో శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలి

-జాతీయ రహదారులపై ఆక్రమణలు, అక్రమ ప్రవేశ మార్గాలను పూర్తిగా తొలగించాలి

-ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలి

-రోడ్డు భద్రతపై రవాణ శాఖ కమీషనర్ ఇల్లంబర్తి నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి జాతీయ రహదారులపై రోడ్డు భద్రతా ప్రమాణాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు .మంగళవారం రాష్ట్ర రవాణ శాఖ కమీషనర్ ఇల్లంబర్తి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలు, ప్రమాదాల నివారణ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల అమలు, అనుసరణ (కంప్లయన్స్) నివేదికల సమర్పణ, ప్రమాదాల తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలు, జాతీయ రహదారుల వెంట ఉన్న ఆసుపత్రుల మ్యాపింగ్, ఆక్రమణల తొలగింపు, అత్యవసర స్పందన వ్యవస్థ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుండి సిపి సునీల్ దత్ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూజిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినవి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, క్రిటికల్ జంక్షన్లలో అవసరమైన రోడ్డు భద్రతా పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు.జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల వెంట వాహనాల కోసం అవసరమైన పార్కింగ్ ప్రాంతాలు, ప్రతి 40 నుంచి 50 కిలోమీటర్ల కు ఒకసారి ప్రజలకు అవసరమైన పార్కింగ్, మరుగుదొడ్లు, ఇతర వే సైడ్ సదుపాయాల వివరాలతో కూడిన అనుసరణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘనను నమోదు చేసి నిబంధనల ప్రకారం జరిమానాలు విధించే వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో ఉంచి, జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించాలని, అంబులెన్స్ సేవలు కూడా దానికి అనుసంధానమై ఉంచాలని తెలిపారు. జాతీయ రహదారు లకు సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల మ్యాపింగ్ పూర్తిస్థాయిలో ఉండాలని ఆదేశించారు.జాతీయ రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని, జాతీయ రహదారులకు అక్రమంగా ప్రవేశ మార్గాలు కల్పిస్తున్న దాబాలు, వాణిజ్య సంస్థలు, ఇతర నిర్మాణాలను కేంద్ర జాతీయ రహదారుల చట్టం ప్రకారం తొలగించాలని సూచించారు. జాతీయ రహదారుల సేఫ్టీ జోన్ పరిధిలో ఎలాంటి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లను శాశ్వతంగా సరిదిద్దేందుకు అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. బ్లాక్‌స్పాట్ల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని వెంటనే సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులను , రోడ్లు-భవనాల శాఖ అధికారులు ఏటీఎంలు (అడ్వాన్స్డ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్), ఆక్రమణలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్, లే-బైలు (లే -బైస్ ), వే సైడ్ అమెనిటీస్, బ్లాక్‌స్పాట్లు, తదితర అంశాలపై చేపట్టిన చర్యలకు సంబంధించిన సమగ్ర అనుసరణ నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు.ఇకపై ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని తప్పని సరిగా నిర్వహించి రోడ్డు భద్రత చర్యల పురోగతిని సమీక్షించాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ ఎస్ఇ యుగంధర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, నేషనల్ హైవే పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 30న గండిగూడెం గ్రామ దేవతల ఆలయాల విగ్రహ ప్రతిష్టాపన, ప్రారంభోత్సవం

## దయార జంగంకుంట ఆక్రమణల పై కఠిన చర్యలు -పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 21 :

అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామదేవతల ఆలయాలలో ఆగస్టు 30న ప్రతిష్టాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆలయంలో దుర్గమ్మ, భూలక్ష్మమ్మ, చిత్తారమ్మ దేవతల విగ్రహాలను ప్రతిష్టించబోతున్నట్లు తెలిపారు. పనులు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. మరో రెండు వారాల్లో పనులు పూర్తిచేసి.. ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. జంగంకుంట ఆక్రమణలపై కఠిన చర్యలు..సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ పార్క్ పరిధిలోని జంగంకుంట పరిధిలో ఇటీవల కొందరు మట్టి నింపుతూ ఆక్రమణలకు పాల్పడడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల దయార గ్రామస్తులు ఈ అంశం పైన ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా.. మంగళవారం ఉదయం స్థానికులతో కలిసి కుంటను పరిశీలించారు. కుంటకు ఒక వైపు నుండి మట్టి నింపుతూ అక్రమించేందుకు ప్రయత్నించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ తో ఫోన్ లో మాట్లాడి.. కుంటను ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కుంట పరిరక్షణకు సంపూర్ణ సహకారం అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రాజు, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు నేనున్నా

- గిరిజనుల జోలికి వస్తే సహించం: ఎమ్మెల్యే పాయం.

- బాధిత గిరిజనులకు పరామర్శ.. ఫారెస్ట్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం.

అశ్వాపురం,జులై 21 (మీడియా టుడే):

ప్రభుత్వం గిరిజనులు, పోడు రైతుల పక్షాన నిలుస్తుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భరోసా ఇచ్చారు.అశ్వాపురం మండలంలోని వేములూరు, మనుబోతులపాడు గ్రామాల్లో ఇటీవల జరిగిన ఘటనల్లో గాయపడిన పోడు రైతులు, గిరిజనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం పరామర్శించారు.బాధితులతో మాట్లాడి ఘటన వివరాలను తెలుసుకున్న ఆయన, మెరుగైన వైద్య చికిత్స కోసం వెంటనే భద్రాచలానికి తరలించాలని స్థానిక సర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి సూచించారు. బాధితులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మనుబోతుల పాడులో ఫారెస్ట్ అధికారుల చర్యలకు గురైన గిరిజనులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహిళలపై బూట్లు, కర్రలతో దాడి చేశారనే ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఒక గిరిజన మహిళను ఫారెస్ట్ అధికారి సంపత్ జుట్టు పట్టుకుని లాగి, కాలితో తొక్కినట్లు వచ్చిన ఆరోపణలు అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని ఎమ్మెల్యే తెలిపారు. సంబంధిత అధికారి సంపత్‌ను సస్పెండ్ చేయడంతో పాటు ఎఫ్ఆర్ఓ సహా మరో ముగ్గురు అధికారులకు మెమోలు జారీ చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో గిరిజనుల పట్ల చట్టవ్యతిరేకంగా, అమానుషంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోడు భూముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం



వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. పోడు రైతులు, గిరిజనులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై బిఎల్ఏలతో సమీక్ష సమావేశం

## -పాల్గొన్న ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం బీర్ల ఐలయ్య



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 21:

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నకిరేకల్ నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ ముప్పా విజయ్ బాబు ఈ ఆర్ ఓ లెవల్ కోఆర్డినేటర్ చామల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బి ఎల్ ఏ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ,ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త ఎంతో కష్టపడి పనిచేశారని అభినందించారు.చివరి దశకు చేరుకున్న ఈ ప్రక్రియను అదే నిబద్ధతతో పూర్తి చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రతి ఓటు అత్యంత కీలకమని స్పష్టం చేశారని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా బి ఎల్ ఏ లు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం అమలులో యాదాద్రి భువనగిరి జిల్లా మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం,రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు.అలాగే ఓట్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# అమీన్ పూర్ నూతన సీఐ ప్రవీణ్ రెడ్డికి కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 21 :**
అమీన్ పూర్: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అమీన్ పూర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ రెడ్డిని అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, దండు రమేష్ యాదవ్, మనే రవీందర్, మున్న, మహేష్, మహేష్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మెగావత్ సురేష్ నాయక్, సత్తన్న ముదిరాజ్,కురుమ నరేష్ యాదవ్, దేవదానం, కొడకంచి రాజు ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,మస్తాన్ నాయుడు, కృష్ణ, సురేష్, షేక్ ఉమెర్, షేక్ జాబేర్ కూడా సీఐ ప్రవీణ్ రెడ్డిని కలిసి అభినందించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాగన్న వర్ధంతి పోస్టర్ల ఆవిష్కరణ

**భైంసా జూలై 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి :**



విప్లవ కళాకారుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న వర్ధంతి సభను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం భైంసా పట్టణంలో వర్ధంతి సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జే. రాజు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. హరిత, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింగరి వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ, కామ్రేడ్ నాగన్న ప్రజా ఉద్యమాలకు, విప్లవ సాంస్కృతిక రంగానికి విశేష సేవలందించారని కొనియాడారు. ఈ నెల 25న హైదరాబాద్‌లో జరిగే నాగన్న వర్ధంతి సభకు అధిక సంఖ్యలో ప్రజలు, విప్లవ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఓటర్ల జాబితా సవరణపై బీఎల్‌ఏ సూపర్వైజర్లతో సమీక్ష

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 21 :**




పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బీఎల్‌ఏ సూపర్వైజర్లతో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోఆర్డినేటర్లు నాగరిగారి ప్రీతం, గూడూరు శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ చేపడుతున్న ఎన్యూమరేషన్, ఫారమ్‌ల నింపుదల, ఓటర్ల వివరాల సేకరణ, ఇతర కార్యాచరణల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఫీల్డ్ స్థాయిలో సూపర్వైజర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా బీఎల్‌ఏ సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

# రైతుల పెట్టుబడి నష్టాన్ని నివారించడమే లక్ష్యంగా 'రైతు నేస్తం' అవగాహన సదస్సు

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 21**




పిట్లం మండలంలోని చిన్న కొడప్గల్ రైతు వేదికలో మంగళవారం 'రైతుల పెట్టుబడి నష్టాన్ని నివారించడమే లక్ష్యంగా 'రైతు నేస్తం' అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కావేరి రైతులకు పంటల ఎంపికపై పలు సూచనలు చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున మొక్కజొన్న, కంది, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజనకరమని వివరించారు.వాతావరణ పరిస్థితుల కారణంగా రైతుల పెట్టుబడులు నష్టపోకుండా ఉండేలా ప్రభుత్వం రైతు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డి కిరణ్,ూాూజూ చైర్మన్ జారా నాగిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, వార్డ్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 21**




పిట్లం మండలం కంబాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి గురుగుల సుజాత--శ్రవణ్ దేశాయి ఆధ్వర్యంలో నేడు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి కుటుంబానికి మొక్కలను అందజేసి, వాటిని ఇంటి పరిసరాల్లో నాటి సంరక్షించి పెంచాలని సూచించారు.పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'దోస్త్' ప్రత్యేక విడత ప్రవేశాలకు అవకాశం

**- జూలై 26 వరకు దరఖాస్తుల స్వీకరణ.. జూలై 30న సీట్ల కేటాయింపు**

**- ఖాళీ సీట్ల భర్తీకి విద్యార్థులు చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలి**




**ఉప్పల్, జూలై 21 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం 'దోస్త్' ప్రత్యేక విడత నోటిఫికేషన్ విడుదలైంది. ఇప్పటివరకు దోస్త్ ద్వారా నమోదు చేసుకోని విద్యార్థులతో పాటు, గత విడతల్లో సీటు రాని వారు, సీటు వచ్చినా కళాశాల మార్చుకోవాలనుకునే వారికి ఈ ప్రత్యేక విడతలో అవకాశం కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ తెలిపారు.కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీ, ఎంపీఎస్, బీజడ్‌సీ, బీజడ్ఎస్), బీకాం, బీఏ తదితర కోర్సుల్లో పరిమిత సంఖ్యలో సీట్లు ఖాళీగా ఉన్నాయని, విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ సమన్వయకర్త జె. విశ్వనాథ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జూలై 26 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు (అంతర్జాల దరఖాస్తులు), జూలై 27 వరకు వెబ్ ఎంపికలు (కళాశాలల ఎంపికలు) నమోదు చేసుకోవచ్చు. జూలై 30న సీట్ల కేటాయింపు జరగనుండగా, జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు స్వీయ హాజరు నమోదు చేయాలి. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 1లోపు అసలు ధ్రువపత్రాలతో కళాశాలలో హాజరుకావాలి.గత విడతల్లో నమోదు చేసుకుని సీటు పొందని విద్యార్థులు ఎలాంటి నమోదు రుసుము లేకుండానే ప్రత్యేక విడతలో పాల్గొనవచ్చని తెలిపారు. కొత్తగా నమోదు చేసుకునే వారు రూ.400 నమోదు రుసుము చెల్లించి దోస్త్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఇంజినీరింగ్, వైద్య ప్రవేశ పరీక్షల కౌన్సెలింగ్‌లో సీటు రాని విద్యార్థులు, ఇంటర్ సప్లిమెంటరీలో ఉత్తీర్ణులైన వారు, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు కూడా ఈ ప్రత్యేక విడతలో ప్రవేశాలకు అర్హులని వెల్లడించారు.

# జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

## -జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జులై 21 :**
జాతీయ రహదారుల పై ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను తూ . చా . తప్పకుండా పాటించేందుకు రవాణా, పోలీస్, నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారులపై రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు, రవాణా, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులు సమన్వయంతో రహదారుల భద్రత, ప్రమాదాల నివారణకు తగిన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. జిల్లా రహదారి భద్రతా టాస్క్ ఫోర్స్.ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం "రైట్ ఆఫ్ వే" మార్గం వెంబడి కొత్తగా ఎలాంటి వాణిజ్య నిర్మాణాలు అనుమతించరాదని, మునిసిపల్, ట్రేడ్ లైసెన్స్ వంటివి "రైట్ ఆఫ్ వే" వెలుపల ఏర్పాటు చేయకుండా చూడాలని, ఎలాంటి కొత్త అనుమతులూ ఇవ్వరాదని పేర్కొన్నారు. జాతీయ రహదారుల వెంట ఆక్రమణలు పరిశీలించేందుకు, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు డ్రోన్ ద్వారా నిఘా ఉంచాలని తెలిపారు. రోడ్డు భద్రత చర్యలకు అవసరమైన నిధులు కేటాయిస్తామని అన్నారు. జాతీయ రహదారుల వెంట గట్టి నిఘా, పెట్రోలింగ్, అక్రమ పార్కింగ్ వంటి అంశాలను పర్యవేక్షించాలని పోలీస్, రవాణా, నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి పెట్రోలింగ్ కోసం పోలీస్ రవాణా శాఖ సిబ్బందితో కూడిన ప్రత్యేక హైవే నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్పీడ్ డిటెక్టర్లు, కెమెరాలు, సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సులు వంటివి పరిశీలించాలని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద హైమాస్ట్ లైటింగ్, స్పీడ్ ఎన్ ఫోర్స్ మెంట్ కెమెరాలు, మెట్రో రిఫ్లెక్టివ్ హెచ్చరిక సంకేతాలు వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వాహన డ్రైవర్లకు విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ వైద్య సహాయం కోసం సమీప ఆసుపత్రులను మ్యాపింగ్ చేయాలని తెలిపారు. ఈ సౌకర్యాలను పరిశీలించాలని, లేని చోట్ల అవసరమైన చర్యలు తీసుకుని నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని పేర్కొన్నారు.

# రేషన్ డీలర్లు సమయపాలన కచ్చితంగా పాటించాలి

**తహసీల్దార్ - ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం**

**- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**




**మీడియా టుడే జూలై 21 సారంగాపూర్ :**
సారంగాపూర్ మండల పరిధిలోని చౌక ధరల దుకాణాల డీలర్లతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని రేషన్ షాపుల డీలర్లు హాజరయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా అమలు చేయడం, సరుకుల పంపిణీలో సమయపాలన పాటించడం మరియు ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయడం రేషన్ షాప్ లైసెన్స్ రెన్యువల్ పెండింగ్ లో ఉన్న డీలర్ వెంటనే రెన్యువల్ ప్రక్రియ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

**సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత:**
ఈ సందర్భంగా తహసీల్దార్ బి.విజయ్ కాంత్ రావు మాట్లాడుతూ.. ప్రతీ చౌక ధరల దుకాణం ప్రభుత్వం నిర్దేశించిన వేళల్లో కచ్చితంగా తెరిచి ఉండాలని స్పష్టం చేశారు. షాపుల వేళలు, సరుకుల వివరాలను స్పష్టంగా బోర్డులపై ప్రదర్శించాలని తెలిపారు. రేషన్ సరుకుల కోసం వచ్చే లబ్ధిదారులు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు గంటల తరబడి వేచి ఉండేలా చేయరాదని, నిర్దేశిత సమయ వేళలను డీలర్లు విధిగా పాటించాలని హెచ్చరించారు.

**ఈ-కేవైసీ పూర్తి చేయడంపై నిర్దేశం:**
ప్రభుత్వ తాజా మార్గదర్శకాల ప్రకారం రేషన్ కార్డుదారులందరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ గుర్తుచేశారు. పెండింగ్‌లో ఉన్న ఈ-కేవైసీ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయడంలో డీలర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని ఆదేశించారు. ఎవరైనా లబ్ధిదారులు సాంకేతిక సమస్యల కారణంగా ఇబ్బంది పడితే, వారికి తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.

**నిబంధనల ఉల్లంఘనకు తావులేదు:**
ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే, విధుల్లో నిర్లక్ష్యం వహించే లేదా సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై ఎలాంటి మొహమాటం లేకుండా శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ హెచ్చరించారు. ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ సజావుగా అందేలా చూడటంలో డీలర్ల బాధ్యత ఎంతో కీలకమని అన్నారు. ఈ సమావేశంలో గిర్దవర్ వెంకట నరసయ్య, డీలర్ల సంఘం అధ్యక్షులు నారాయణ రెడ్డి రేషన్ షాపుల డీలర్లు పాల్గొన్నారు.

# జిన్నారం సర్వే నెం. 1 బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి

## ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి

**జిన్నారం / పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే, జులై 21 :**
జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేత జిన్నారం సర్వే నెం. 1 బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. ?సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామంలోని సర్వే నెం. 1 కి సంబంధించిన 150 ఎకరాల భూ బాధితులైన రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇవాళ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడి రైతులు దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.?గతంలో ఈ భూమిని హెచ్‌ఎండిఏ కి కేటాయించినప్పటికీ, నేటి వరకు రైతులకు ఎలాంటి ప్లాట్లు లేదా సరిహద్దులు కేటాయించకపోవడం వల్ల రైతులు తీవ్ర అభద్రతాభావాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. సర్వే నంబర్ 1 ని ధరణి పోర్టల్ నుండి తొలగించడం వల్ల గత నాలుగేళ్లుగా రైతుబంధు, రైతుబీమా వంటి కీలకమైన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక రైతులు అకారణంగా నష్టపోతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా ఈ భూమిని టీజీఐఐసి కి బదిలీ చేయాలని, అలాగే గుమ్మడిదల తరహాలో ఎకరానికి రూ. 60 లక్షల నష్టపరిహారంతో పాటు 100 చదరపు గజాల ఇంటి ప్లాట్‌ను అర్హులైన రైతులందరికీ అందించేలా ప్రభుత్వానికి తక్షణమే సానుకూల నివేదిక పంపాలని కలెక్టర్‌ను కోరారు. రైతుల పక్షాన నిలబడి వారికి సంపూర్ణ న్యాయం జరిగే వరకు అవసరమైన అన్ని స్థాయిల్లోనూ పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తి పెంపొందించాలి

**- నాచారం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక**




**ఉప్పల్, జూలై 21 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థి మంత్రివర్గం (స్టూడెంట్ క్యాబినెట్) ఇన్వెస్టిచర్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏజీఎం మహ్మద్ అలీ నూర్, డీన్ రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్స్ డా. షారోన్, వెంకట్ నరసయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ పుల్లారావు, రవి, అధ్యాపకులు, ఇన్‌చార్జులు, నాచారం ఎస్సై ఎస్‌కే మైబెల్లీ, డబ్ల్యూఎస్ఐ రజని కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన విద్యార్థి మంత్రివర్గ సభ్యులకు అభినందనలు తెలిపిన అతిథులు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థులు విద్యపై పూర్తి దృష్టి సారిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవించాలని, మంచి విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్లకు బ్యాడ్జీలు, సర్టిఫికెట్లు, అవార్డులు అందజేసి సత్కరించారు. వారి నాయకత్వ పయనం విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ వార్త ఈనాడు జిల్లా పేజీ శైలిలో సంక్షిప్తంగా, స్పష్టంగా రూపొందించబడింది.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని చెరువు కట్ట రామేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 21**



పిట్లం మండల కేంద్రంలోని చెరువు కట్ట రామేశ్వర ఆలయంలో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రకృతి అనుకూలించి మంచి వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

## గురుపూజతో పాండురంగాశ్రమ ఉత్సవాలు ప్రారంభం

### 95వ ఆషాడి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

**మర్కూక్ జూలై 21(మీడియా టూ డే )**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం భావనందాపూర్ గ్రామం లో తెలంగాణ పండరీపురంగా పేరుగాంచిన శ్రీ పాండురంగాశ్రమ 95వ ఆషాడి ఉత్సవాలు గురు పూజతో ఘనంగా, ప్రారంభ మయ్యాయి. మంగళవారం ఉదయం భావానంద భారతి స్వామి వారి పాదుకలకు పూజ అభిషేకం పుష్పార్చన వైభవంగా భక్తి శ్రదలతో నిర్వహించారు. గురుపూజ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. ఆశ్రమ ప్రాంగణం భజనలు,నామస్మరణలతో మారుమోగింది. ఆషాడి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారంసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లుముందు ముందు వివిధ సాంస్కృతిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయి. అని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.

## మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి మురళి

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 21**



పిట్లంలో ని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా పంచాయతీ అధికారి మురళి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని స్టోర్‌రూమ్, కిచెన్‌ను పరిశీలించి విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. అలాగే హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ సందర్భంగా హాస్టల్ కార్యదర్శి బల్‌రామ్ పాల్గొన్నారు.

## పిట్లంలో TSCPSE జనజాగరణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 21**



మండలంలోని పిట్లం బాయ్స్ హైస్కూల్‌లో మండల విద్యాధికారి దేవి సింగ్ ఆధ్వర్యంలో యాజ్ఞూరాజుఖ నిర్వహించే 'జన జాగరణ యాత్ర' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎన్నికల హామీ మేరకు జూఎను రద్దు చేసి ఝూను అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జనజాగరణ యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే ఆగస్టు 23న నిర్వహించే 'చలో హైదరాబాద్' బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. కార్యక్రమంలో TSCPSEU, PRTU, TPTF, UTF సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా మైసరి సంతోష్

**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 21...**



నిజామాబాద్ పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. నగరంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భవనంలో జిల్లా అధ్యక్షులు నల్ల మధుసూదన్ సారథ్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ మొదలైంది. అధ్యక్ష పదవికి మైసరి సంతోష్,వాల రవీందర్ రావు, కార్యదర్శులుగా మాదాసు మల్లేష్, మామిడి రాజశేఖర్, కోశాధికారులుగా బేతుగంగాధర్, బత్తుల మురళి లు పోటీలో ఉండగా మొత్తం 470 ఓట్లు గల పట్టణ కమిటీలో 317 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష అభ్యర్థులలో మైసరి సంతోష్ కు 207 ఓట్లు పడడంతో వాల రవీందర్రావుకు 110 ఓట్లు వచ్చాయి. 97 ఓట్ల తేడతో మైసరి సంతోష్ ఘన విజయం సాధించారు. కార్యదర్శిగా మాదాస్ మల్లేష్, కోశాధికారిగా బేతు గంగాధర్ లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బీర్కూరు సుధాకర్, కోశాధికారి మోర సాయిలు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సీనియర్ కెమిస్ట్రీ వినోద్ గౌడ్,పట్టణ కమిటీ ప్రస్తుత అధ్యక్షులు అలసాని శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్ బాబు నివాళులర్పించిన టీజేఏసీ నేతలు.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 21):**



మల్లి దశ ఉద్యమకారుడు మాణిక్ బాబు చిత్రపటానికి పూలమాలవేసి టీజేఏసీ నేతలు నివాళులర్పించారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలంగాణ టీ జేఏసీ కమిటీ మలిదశ ఉద్యమంలో చురకైన పాత్ర పోషించి ఎన్నో ఉద్యమాలు చేసిన మాణిక్ బాబు అకాల మరణం చాలా బాధాకరం అని ఆ కుటుంబానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పినందుకు అచ్చంపేట టీజేఏసీ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట జెఏసి ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాశన్న యాదవ్, బిచ్చనాయక్, నరసింహ గౌడ్, బాలాజీ, గౌరీ శంకర్, పర్వతాలు, యాదయ్య, గోపాల్, పాండు, మీడియా ఇంచార్జి మహబూబ్ అలీ, భాస్కర్, మోహన్, రామకోటి, శ్రీకాంత్, తదితరులు నివాళులర్పించారు.

## ఘనంగా బీఆర్ఎస్ నేత పూడూరి జితేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాగిడి లక్ష్మారెడ్డి - ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేస్తానన్న పూడూరి జితేందర్‌రెడ్డి**

**- ఉప్పల్, బీరప్పగడ్డ, చిలుకానగర్ డివిజన్ల నుంచి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు**



**ఉప్పల్, జూలై 21 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పూడూరి జితేందర్‌రెడ్డి (ఉప్పల్ పీజేఆర్) జన్మదిన వేడుకలు ఉప్పల్‌లోని హనుమసాయినగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి జితేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి పూడూరి జితేందర్‌రెడ్డి అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయనకు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించి ప్రజాసేవలో మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. పూడూరి జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి అండగా నిలుస్తున్న పార్టీ నాయకత్వం, నాయకులు, కార్యకర్తలు, యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉప్పల్, బీరప్పగడ్డ, చిలుకానగర్ డివిజన్లకు చెందిన యువకులు భారీ సంఖ్యలో పాల్గొని పూడూరి జితేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించగా, పార్టీ నాయకులు ఆయన ప్రజాసేవ మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

### అధికారులతో సమీక్షలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాదు జులై 21 (మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆయన నగర అభివృద్ధిపై కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ ఇబ్బందులు, అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ పనులు తదితర అంశాలపై చర్చించి సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నగరంలోని అన్ని ప్రధాన మార్గాలలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని అన్నారు. అవసరమైన చోట వన్ వే అమలు చేయాలని, యూటర్న్ ల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రోడ్డు భద్రత నిబంధనలు పక్కగా పాటించేలా వాహన చోదకులకు అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ రూల్స్ ను పక్కాగా అమలు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, ఆయా ప్రాంతాలలో రోడ్లపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చివేయించాలని చెడిపోయిన రహదారులకు మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలంలో గుంతల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున ఈ పనులకు తక్షణమే చేపట్టాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన పురాతన వాటర్ ట్యాంకులను కూల్చి వేయించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పూలాంగ్ చౌరస్తా, ఓల్డ్ ఎల్ఐసి చౌరస్తా తదితర ముఖ్య కూడళ్ళ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులకు అవకాశం లేకుండా సర్కిళ్లను వెడల్పు చేయాలని అన్నారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ భవన సముదాయాల పనులను, కళాభారతి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయించి యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయించాలని సూచించారు. తాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎల్లమ్మ గుట్టలో మంచినీటి ట్యాంకును నిర్మించాలని సూచించారు. రింగ్ రోడ్డు ప్రతిపాదనలు రూపొందించాలని ఇంటింటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి కాకుండా వాటి పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు అదనపు కలెక్టర్ భుజంగరావు, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా పిడిఎసుయు మానవహారం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారం, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఆందోళనకు సంఘీభావంగా, పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో భారీ ఎత్తున విద్యార్థులతో స్థానిక ఉమెన్స్ కాలేజీ నందు మానవహారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం ఢిల్లీలో జరుగుతున్న ఉద్యమాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారి గొంతును వినకుండా నిరసనలను అణచివేయడానికి ప్రయత్నించడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, పరీక్షల నిర్వహణలో భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశాలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల నిర్బంధ చర్యలను వెంటనే నిలిపివేయాలని, విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు యశ్వంత్, స్టాలిన్ ,మనోజ్, మహేష్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం రైల్వే గేట్‌కు మోక్షం,ఆర్వోబి నిర్మాణంపై ముందడుగు

### ఎంపీ వద్దిరాజు చొరవకు దక్కిన ఫలితం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

చింతకాని మండలం రామకృష్ణాపురం సమీపంలోని 107 రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణానికి ఎట్టకేలకు అడుగు ముందుకు పడింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించింది. దానికి తోడు గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులు, వివిధ పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందన లభించింది. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్, ఇతర అధికారులతో కలిసి రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్వోబి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ అంశం.. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆమోదం తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉపసర్పంచ్ గాదె రామారావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్ మాట్లాడుతూ.. ఆర్‌ఓబీ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్మాణం కోసం భూములు కోల్పోయే రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందజేస్తామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే సర్వే పనులు ప్రారంభించి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరిస్తే ఆర్‌ఓబీ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**ఎంపీ వద్దిరాజు కృషి**

రామకృష్ణాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం గ్రామస్తులంతా ఏడాది క్రితం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు రవిచంద్ర స్పందించి ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సందర్భంగా రామకృష్ణాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకత గురించి మంత్రికి వివరించారు. ఆ మేరకు కొద్ది రోజులకే రైల్వే మంత్రి స్పందించి ఎంపీ రవిచంద్ర కు లేఖ రాశారు. బ్రిడ్జి నిర్మాణ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, దీనిపై తొందరలో సముచిత నిర్ణయం తీసుకుంటామని హామీ ఇస్తూ మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు. ఆ మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిత్వ కార్యాలయం నుంచి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురం గ్రామస్తులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి వివేక్ ను కలిసిన కవ్వంపల్లి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 21 :**

హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మానకొండూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు, కార్మికులు, ఉపాధికి సంబంధించిన అంశాలపై మంత్రితో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరగా, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# MIDH పథకం కింద తేనెటీగల పెంపకానికి ప్రోత్సాహకం

**రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే , జూలై 21**

వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం పొందేందుకు తేనెటీగల పెంపకం (దీవవ ఖవవజూఱఅఅ్త) ఉత్తమమైన ఉపాధి మార్గమని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ తెలిపారు. వీ×ణ౨ (Mission for Integrated Development of Horticulture) పథకం కింద తేనెటీగల పెంపకానికి అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.తేనెటీగల పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితో తేనె, మైనం (దీవవం్ఖుఇ), ప్రొపోలిస్ వంటి విలువైన ఉత్పత్తులను విక్రయించి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. అలాగే తేనెటీగల ద్వారా పంటల్లో పరాగసంపర్కం మెరుగుపడి పండ్ల తోటలు, కూరగాయలు, నూనెగింజల పంటల్లో 20 నుంచి 30 శాతం వరకు దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ప్రభుత్వ సబ్సిడీ అందుబాటులో ఉంటుందని, ఆసక్తి గల రైతులు తమ సమీప ఉద్యానవన అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంప్రదించాల్సిన అధికారులు:- మెదక్ ఉద్యాన అధికారి (HO): 8977714423- నర్సాపూర్ ఉద్యాన అధికారి (HO): 8977714422- మెదక్ ఉద్యాన విస్తరణ అధికారి (౨జూ): 9000591771- నర్సాపూర్ ఉద్యాన విస్తరణ అధికారి (HEO): 9553960696- అల్లాదుర్గ్ ఉద్యాన విస్తరణ అధికారి (HEO): 7730023315"తేనెటీగల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందండి -- పంట దిగుబడిని పెంచండి -- ప్రకృతిని పరిరక్షించండి" అని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ రైతులకు పిలుపునిచ్చారు.

# పార్కింగ్‌లో ఉరివేసుకున్న యువకుడు

**మల్లాపూర్‌లో విషాదం.. 17 ఏళ్ల బాలుడి ఆత్మహత్య**

**మద్యం మత్తులో ఘాతుకానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యుల వాంగ్మూలం**



**ఉప్పల్, జూలై 21 ( మీడియా టుడే ప్రతినిధి):**

మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగలక్ష్మి నగర్ కాలనీలో 17 ఏళ్ల యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన పసుపుల శేఖర్ కుమారుడు పసుపుల నాని (17) ఈ నెల 19న స్నేహితులతో కలిసి బ్యాండ్ కార్యక్రమానికి వెళ్తున్నట్లు ఇంటి నుంచి వెళ్లాడు. 20వ తేదీ మధ్యాహ్నం ఇంటికి వచ్చి స్నానం చేసిన అనంతరం తిరిగి బయటకు వెళ్లాడు.మంగళవారం తెల్లవారుజామున అదే భవనంలో నివసిస్తున్న బంధువులు పార్కింగ్ ప్రాంతంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని నాని వేలాడుతూ ఉండటాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్ సిబ్బందిని పిలిపించారు. వైద్య సిబ్బంది పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ప్రాథమిక విచారణలో పార్కింగ్‌లో ఉన్న కారుపైకి ఎక్కి సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడు మద్యం మత్తులో ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తండ్రి పసుపుల శేఖర్ ఫిర్యాదులో పేర్కొనగా, తన కుమారుడి మరణంపై ఎలాంటి అనుమానం లేదని తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు దర్యాప్తు అధికారి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

**సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**

**పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 21**

నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు.పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఎస్పీ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. అనంతరం స్టేషన్‌లోని ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, కేసు డైరీలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని సమీక్షించారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి చట్టపరమైన నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని తెలిపారు.రాత్రి గస్తీ, పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాల్లో విలేజ్ పోలీస్ ఆఫీసర్లు (వీపీఓలు) సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, బ్యాంకింగ్, ఫేక్ లింకుల ద్వారా జరిగే మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసం దుకాణాలు, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు విస్తృతంగా చేపట్టాలని ఎస్పీ సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు నేరస్తులను గుర్తించడం, దర్యాప్తులో కీలక ఆధారాలు సేకరించడం సులభమవుతుందని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ముందుకు రావాలని కోరారు.ఈ తనిఖీల్లో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, ఎస్ఐలు రంజిత్ రెడ్డి, జగన్మోహన్, కృష్ణయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జి ప్రజాస్వామ్య హత్యే

**- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి . రాజు డిమాండ్**




మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి:

పార్లమెంట్ సమీపంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం జరిపిన లాఠీచార్జిని ఏఐఎస్ఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి .రాజు పేర్కొన్నారు.ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా నిరసన తెలిపినా, వారి గొంతును లాఠీలతో అణచివేయడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. ప్రశ్నించే ప్రతి గొంతును బలప్రయోగంతో అణచివేయాలనే ధోరణిని దేశ ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని అన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, వాటిని వినకుండా పోలీసులతో దాడులు చేయించడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ఈ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై లాఠీచార్జికి ఆదేశాలు ఇచ్చిన అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, విద్యార్థులపై నమోదు చేసిన అన్ని కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థులను శత్రువులుగా చూడడం మానుకోవాలని, వారి సమస్యలను అణచివేతతో కాకుండా చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. విద్యార్థులపై దాడులు కొనసాగితే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా, అవసరమైతే దేశవ్యాప్తంగా కూడా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, లక్ష్మణ్ నాయకులు ధర్మేంద్ర, శేఖర్,వేణు, వెంకట్ ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్. లక్ష్మణ్ జిల్లా నాయకులు. ధర్మతేజ అరుణ్ వంశీ అర్జున్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

# వెంకట సాయి నగర్ సీసీ రోడ్లకు ఎమ్మెల్యే చొరవ

**- కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి**

**- అధికారులకు వెంటనే సిఫారసు.. ప్రతిపాదనలు వేగవంతం చేయాలని ఆదేశం**



**ఉప్పల్, జూలై 21 ( మీడియా టుడే ప్రతినిధి):**

వెంకట సాయి నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీలోని పలు అంతర్గత వీధులు ఇప్పటికీ మట్టి రోడ్లుగానే ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో రోడ్లు బురదమయంగా మారి చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, అత్యవసర సమయంలో అంబులెన్స్, అగ్నిమాపక, ఇతర సేవా వాహనాలు కూడా కాలనీలోకి చేరుకోవడం కష్టంగా మారుతోందని వివరించారు. దుమ్ము, బురద కారణంగా ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని, వందలాది కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా సీసీ రోడ్ల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి సంబంధిత జోనల్ కమిషనర్‌కు వాట్సాప్ ద్వారా సిఫారసు లేఖ పంపించారు. కాలనీ రోడ్లకు సంబంధించిన సమగ్ర అంచనాలను త్వరగా సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే, కాలనీ సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, ఎండి జాంగీర్, కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను సస్పెండ్ చేయాలి

**ఎన్టీఎ సంస్థని పూర్తిగా రద్దు చేయాలి.**



**మహబూబ్ నగర్‌లిమీడియా టుడే ప్రతినిధి:**

నిన్న ఢిల్లీ జంతర్ మంతర్ లో శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థి నిరుద్యోగులపై లాఠీచార్జును వ్యతిరేకిస్తూ నేడు మహబూబ్ నగర్ యువజన సంఘం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ,, ఢిల్లీలో శాంతియుతంగా విద్యార్థులు నిరుద్యోగులు నిరసన కార్యక్రమం చేస్తుంటే ఆర్ఎస్ఎస్,బిజెపి, మరియు పోలీస్ లు వారిపై లాఠీచార్జ్ చేయడం తీవ్ర దుర్మార్గమైన పరిస్థితి అని అన్నారు. డిగ్రీలు,పీజీలు,చదివిన పట్టాలు వస్తున్నాయి తప్ప, పట్టాలు నిరుద్యోగ పొట్ట నింపడం లేదని తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ పై బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఆక్షన్ తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థి నిరుద్యోగుల పట్ల బిజెపి ప్రభుత్వం మొండి వైఖరి వహిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఇప్పటికీ 12 కోట్ల ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. నిరుద్యోగుల విద్యార్థుల పట్ల బిజెపి సవితి తల్లి ప్రేమ చూపుతుందని వారు తెలిపారు.తక్షణమే బిజెపి ప్రభుత్వం స్పందించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి నిరుద్యోగులకు విద్యార్థులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి న్యాయం చేయాలని తెలిపారు. లేని దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్,మనోహర్, రవి,శివ,రాజు,లక్ష్మణ్,సురేందర్, తదితరులు పాల్గొన్నారు..

# బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరమును ఏర్పాటు చేయడం అభినందనీయం

**గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి**

**తొర్రూర్,జులై 21 (మీడియా టుడే)**

బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని చీకటాయపాలెం గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి అన్నారు.మంగళవారం చీకటయపాలెం గ్రామపంచాయతీ నందు బాలవికాస ఆధ్వర్యంలో హనుమకొండవారి లక్ష్మీ నరసింహ హాస్పిటల్ లుమినస్ వారి డాక్టర్ సంధ్యారాణి సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరమును ఉద్దేశించి గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి మాట్లాడుతూ, మీ బాలవికాస సంస్థ నుండి మా గ్రామానికి వచ్చిగ్రామంలోని ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి మెడిసిన్ అందించినందుకు గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ తేజస్విని, సంకీర్తనాలుమాట్లాడుతూ ఆడవాళ్ళ గర్భకోశ, పిల్లలు లేని వారికి వారి సమస్యలను వివరించి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ పడకంటి సరస్వతి శేఖర్ లు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.బాలవికాస కోఆర్డినేటర్ జె. శైలజ మాట్లాడుతూ, బాలవికాస వ్యవస్థాపకులు బాలతెరిస్ జంగ్రాస్ ప్రతి సంవత్సరం 180 గ్రామాలలో హెల్త్ క్యాంపులు పెట్టడం జరుగుతుందని తెలిపారు.కరోబార్ తండా లింగమూర్తి మాట్లాడుతూ గ్రామంలోని దాదాపుగా 170 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం అభినందనీయమని ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణస్వామి, వార్డు సభ్యులు పిండిగా ఏకాంబరం, ఆర్.ఎం.పి మురళి, లూమినస్ వారి సిబ్బంది, బాలవికాస కోఆర్డినేటర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 21**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో వేగవంతంగా పూర్తి చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్‌వోలు (EROs), ఏఈఆర్‌వోలు (AEROs)తో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.బూత్ స్థాయి అధికారులు (BLO\T) ఇంటింటికీ వెళ్లి పూర్తి సమాచారాన్ని సేకరించి, ప్రజలకు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను స్వీకరించి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అందిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. జిల్లాల వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఇప్పటికే 83 శాతం పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగిలిన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఐటీఐ కళాశాలలపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలి

## యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జగన్



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 21

మెదక్ జిల్లాలోని ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు.మంగళవారం పలు ప్రైవేట్ ఐటీఐ కళాశాలలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా రూ.40 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని, కొన్ని కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన వాష్‌రూమ్ సౌకర్యం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకునేందుకు వెళ్లిన సమయంలో కూడా వివిధ పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా కొన్ని ఐటీఐ కళాశాలలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.రామాయంపేట, చెగుంట, తూప్రాన్, నర్సాపూర్ ప్రాంతాల్లోని ప్రైవేట్ ఐటీఐ కళాశాలలపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జగన్ కోరారు.

# చిలుకూరు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బండి మోహన్ బాబుకి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్మానం

చిలుకూరు :-జూలై 21(మీడియా టుడే )



యమ్ ఆర్ పి స్ , యమ్ ఎస్ పి , రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎస్సై బండి మోహన్ బాబుని శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించి శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉంటూ మండల వ్యాప్తంగా మంచి పేరు పొందాలని తెలియపరిచారు ఈ కార్యక్రమం లో వీ:రూ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ, మీరూ మండల అధ్యక్షులు మాతంగి వీరాస్వామి మాదిగ,. మైనారిటీ నాయకులు షేక్ మౌలానా, ఎంజూ జిల్లా నాయకులు మేరిగా రామారావు, ఎంజూ సిద్దెల పిచ్చయ్య..

# సిపిఐ మరియు ఏఐవైఫ్ నుండి అనంతుల రామును సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ

**చిలుకూరు గ్రామ శాఖల కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు,**

**ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు తెలిపారు.**

చిలుకూరు :-జులై 21(మీడియా టుడే )



ఈరోజు దొడ్డ నరసయ్య గారి భవన్ లో జరిగిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు ఈనెల 19వ తేదీన చిలుకూరు గ్రామంలో జరిగిన ఏఐవైఎఫ్ మూడవ జిల్లా మహాసభలలో మద్యం తాగి వచ్చి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తించినట్లు అదేవిధంగా పార్టీ జిల్లా నాయకులతో దురుసుగా ప్రవర్తించి అసభ్యకరంగా మాటలు మాట్లాడడం వలన అతని పార్టీ నుంచి యువజన సంఘం నుండి సస్పెండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లుట్ల కనకయ్య, దొడ్డ రమేష్ కట్టెకోల నాగేశ్వరరావు దొడ్డ నాగేశ్వరరావు మండవ వెంకటి, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కడారు మధు ఏఐవైఎఫ్ చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు బాలే బోయిన మహేష్ వడ్డేపల్లి కోటేష్ మాదారపు మాదారపు లక్ష్మయ్య మల్లెపశీగు సూరిబాబు కొండలు షేక్ జాన్ పాషా కృష్ణమూర్తి మాదాసు చిన్న ముత్యాలు బాలెబోయిన రవి జిల్లా శ్రీను షేక్ మౌలానా మాదాసు ప్రశాంతు అంకులు తదితరులు పాల్గొన్నారు

# మూతలు లేని మ్యానువల్స్ తో ప్రజలకు ఇబ్బంది

**మిర్యాలగూడ, జులై 21 (మీడియా టుడే):**



మిర్యాలగూడ పట్టణంలోని 36వ వార్డు సుందర్ నగర్ లో మూతలు లేని మ్యానువల్స్ తో ప్రజలకు ఇబ్బందితో పాటు ప్రాణాంతకంగా మారాయి. వర్షాకాలం కావటంతో నీట మునిగి డ్రైనేజీ గుంతలు తెలియక చిన్న పిల్లలు, వృద్దులు, వాహనదారులు అందులో పడి మృత్యువాత పడే అవకాశాలు వున్నాయి. అంతేకాకుండా తెరిచి ఉన్న మ్యానువల్స్ నుండి దుర్వాసనలు, దోమల బెడదతో ఇక్కడి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నామని ఇకనైనా మూతలు లేని మాన్యువల్స్ ను, ప్రమాదకరంగా ఉన్న గుంతలను వెంటనే స్థానిక మున్సిపల్ అధికారులు స్పందించి తగు చర్య తీసుకోవాలని 36వ వార్డు సుందర్ నగర్ ప్రజలు పేర్కొన్నారు

# సమయ పాలన పాటించిన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బందా!!!



ఇల్లందు, మీడియా టుడే;-

రాష్ట్రశీలో అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఒక్క లెక్క కానీ ఇల్లందు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది ఒక్క లెక్క మాకు నచ్చినప్పుడు వస్తాం నచ్చకపోతే రాశీ!! అన్న విధంగా వారి విధానం నడుస్తుంది, ఇక్కడా పని చేస్తున్న సిబ్బంది విధానం, సబ్ రిజిస్టర్ కూడా తాను సొంత పనులకు ఇచ్చే ప్రాధాన్యత ,ప్రభుత్వం జీతం తీసుకొనే కార్యాలయానికి మాత్రం చూపించారు, అన్న విమర్శ ఇల్లందు ప్రాంతంలో బలంగా వినిపిస్తున్నది,

# చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో యువకుడికి ఏడాది జైలు

**రూ.50 వేల జరిమానా విధించిన పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్**



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 22

చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన కేసులో తూప్రాన్‌కు చెందిన లిఅరిగే శివకుమార్ (20)లికు పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, డిగ్రీ చదువుతున్న శివకుమార్ చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా ద్వారా పంపిస్తున్నాడనే సమాచారంతో పోలీసులు అతని మొబైల్ ఫోన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక వ్యక్తి పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించి ఇతరులకు చట్టవిరుద్ధమైన అశ్లీల కంటెంట్‌ను పంపుతున్నట్లు గుర్తించారు. అనంతరం సైబర్ క్రైమ్ విభాగం సహకారంతో ఐపీ అడ్రస్‌తో పాటు ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని గుర్తించారు.ఈ కేసును తూప్రాన్ ఎస్ఐ శివానందం 2026 మే 12న నమోదు చేయగా, అప్పటి సీఐ రంగకృష్ణ దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రభుత్వ న్యాయవాది బాలయ్య వాదనలు వినిపించగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సుభావాలి నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించారు.ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ నాగరాజు కీలకంగా పనిచేశారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను చూడడం, నిల్వ ఉంచడం, షేర్ చేయడం లేదా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఎక్కడైనా ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.

# పార్టీ బలోపేతానికి, కార్యకర్తల రక్షణకే మా ప్రాధాన్యత

**బీజేపీ రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి - సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తన తీరు మార్చుకోవాలని హితవు**

**రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యం**

గజ్వేల్, జూలై 21 : మీడియా టుడే

తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం నుంచి నోటీస్ రావడం అనేది పూర్తిగా పార్టీ అంతర్గత వ్యవహారమని, ఈ విషయాన్ని అందరూ గ్రహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు దారం గురువారెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గురువారెడ్డి మాట్లాడుతూ ఇటీవల గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసమే నూతన కమిటీని నియమించడం జరిగిందని, తామెప్పుడూ పార్టీకి వ్యతిరేకమైన కార్యక్రమాల్లో పాల్గొనలేదని స్పష్టం చేశారు. బీజేపీ కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న నిబద్ధత కలిగిన కార్యకర్తలను కాపాడుకోవలసిన బాధ్యత నాయకులందరిపై ఉందన్నారు. సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ చేస్తున్నామన్నారు. తన తీరు మార్చుకోవాలని సూచించారు. పార్టీ పదవిని అడ్డుపెట్టుకుని వసూళ్లకు పాల్పడటం సరైన పద్ధతి కాదని, ఇకనైనా అటువంటి కార్యక్రమాలను స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు స్వార్థ ప్రయోజనాలను పక్కనపెట్టి, పార్టీని కాపాడేందుకు, బలోపేతం చేసేందుకు కృషి చేయాలని హితవు పలికారు. గజ్వేల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎంతో బలంగా ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు రాములు, కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్, అనంత్ సాయి పాల్గొన్నారు.



# అమెరికాతో వ్యవసాయ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి

**కిసాన్ సంయుక్త మోర్చా -(ఎస్ కేయం) ఆధ్వర్యంలో తొర్రూర్ లో ఒప్పంద పత్రాల దగ్ధం**



తొర్రూరు,జూలై 21 (మీడియా టుడే)

అమెరికాతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకున్న వ్యవసాయ వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్కేయం నాయకులు తొర్రూర్ లో ధర్నా నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజు తొర్రూరు మండలం కేంద్రంలో గాంధీ సెంటర్లో ఎస్ కే ఎమ్ ఆధ్వర్యంలో అమెరికా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పంద పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. అనంతరం ఎస్కేయం నాయకులు , బొల్లం అశోక్ ,ముంజపెల్లి వీరన్న, ఆలకుంట్ల సాయిలు, గణపురం లక్ష్మణ్ ,కొత్త వెంకట్ రెడ్డి లు సంయుక్తంగా మాట్లాడుతూ, భారతదేశ వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు అన్నిటిని యూరోపియన్ యూనియన్ తో చేసుకున్న చీకటి అసమాన ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకోవాలని రైతు, కూలీలను కాపాడుకుందాం అని వారు అన్నారు. ఈ ప్రమాదకరమైనటువంటి స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వల్ల చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం వ్యవసాయక దేశం వ్యవసాయంపైనే ఆధారపడి కోట్లాది కుటుంబాలు జీవిస్తున్నాయని వారి జీవనం మనుగడకు దెబ్బతీస్తే విధానాలను వెంటనే రద్దు చేసి భారతదేశాన్ని కాపాడాలని లేనియెడల రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు మిగతా అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ వాణిజ్య ఒప్పంద పత్రాలను ఎస్కేమ్ నాయకులు దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎండి యాకూబ్ జమ్ముల శ్రీను, దర్గయ్య, తిమ్మిడి రవి, రామకృష్ణ, ముద్దెరబోయిన వెంకన్న, రాధా, షమీనా, భాగ్య, వరలక్ష్మి,వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా

# మండలాపురం ఫిరంగి బాధ్యతలు స్వీకరణ

భద్రాచలం ,మీడియా టుడే ;-

ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా మండలాపురం ఫిరంగి మంగళవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిగా విధులు నిర్వహించిన విజయలక్ష్మి జాయిన్ డైరెక్టర్గా పదోన్నతి పై హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయానికి బదిలీ అయినందున ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా విధులలో జాయిన్ అయిన మండలాపురం ఫిరంగికు ఆమె బాధ్యతలు అప్పగించారు.డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా బాధ్యతలు స్వీకరించిన మండలాపురం ఫిరంగి భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ను తన ఛాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పిఓ అభినందించి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమపాఠశాలలు జిపిఎస్ పాఠశాలలు వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రత్యేక దృష్టి సారించాలని అలాగే అన్ని పాఠశాలల్లో మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చొరవ చూపాలని డిడి కు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శ్రీమతి చందన తదితరులు పాల్గొన్నారు.



# గుడిసెలలో నివసిస్తున్న వారి వివరాలు సేకరణ ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు

చిలుకూరు:-జూలై 21 (మీడియా టుడే )



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గుడిసె రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని తీసుకున్న కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాలలో (హట్ సర్వే)ను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో ముక్కపాటినరసింహారావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 11 గ్రామాలలో 97 మంది గుడిసెలలో నివసిస్తున్నట్లు పై అధికారుల నుండి వచ్చిన జాబితా ప్రకారం ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నామని మండల అభివృద్ధి అధికారి ముక్కపాటి నరసింహారావు అన్నారు. ఇందులో ప్రాథమికంగా నిర్వహించిన సర్వేలో 53 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు.మిగిలిన వారు వివిధ కారణాలవల్ల వారిని రిజెక్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ స్వర్ణ, గ్రామ పంచాయితీ కార్యదర్శి షరుపుద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు చిలుకూరులో నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తనిఖీలు

**గంజాయి డ్రగ్స్ నివారణకు ప్రత్యేక చర్యలు**

**- ఎస్సై బండి మోహన్ బాబు**



చిలుకూరు:-జులై 21(మీడియా టుడే )

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో నార్కోటిక్ డాగ్ “రోలెక్స్” సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై బండి మోహన్ బాబు, తెలిపారు. మండల కేంద్రంలోని హోటల్స్ బస్టాండ్ ప్రాంతాలతో పాటు పాన్ షాపులు, టీ దుకాణాలు, మందుల దుకాణాలు, కూరగాయల దుకాణాలు, తదితర రద్దీ ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టారు.మత్తు పదార్థాల అమ్మకం, కొనుగోలు, రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మైనర్ పిల్లలకు గుట్కా, టొబాకో ఉత్పత్తులు, సిగరెట్లు విక్రయించవద్దని దుకాణదారులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు వ్యసనాలు ఆరోగ్యంతో పాటు కుటుంబాలు, సమాజాన్ని కూడా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే పోలీసులకు 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ కానిస్టేబుళ్లు సలీం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## పిట్లంలో ఈగల్ టీమ్ ఆకస్మిక తనిఖీలు.. డాగ్ స్క్వాడ్‌తో కిరాణా, పాన్ షాపుల్లో విస్తృత సోదాలు




**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 21**

పిట్లం మండల కేంద్రంలో మంగళవారం కామారెడ్డి జిల్లా ఈగల్ (జూా+బాజు) టీమ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ విక్రయాలను అరికట్టే లక్ష్యంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, ఇతర అనుమానాస్పద ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ సహాయంతో విస్తృతంగా సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు దుకాణాల్లో విక్రయిస్తున్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించి, నిషేధిత మత్తు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు ఉన్నాయా అనే విషయాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా నిరోధించేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. మత్తు పదార్థాల విక్రయం, రవాణా లేదా వినియోగం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ టీమ్ హెచ్చరించింది. సమాజానికి హానికరమైన మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, ఎక్కడైనా అక్రమ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

## ఎస్ఐఆర్‌పై బీజేపీ దృష్టి

**భైంసా జూలై 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**




జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ పిలుపునిచ్చారు. మంగళవారం నిర్మల్ జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బోగస్ ఓట్ల తొలగింపునకు ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. గడువులోగా ప్రక్రియను విజయవంతం చేయాలని బీఎల్ఏలకు సూచించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, సంఘటన మంత్రి ప్రధాన చంద్రశేఖర్ జీ, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి జర్నలిస్టుల ఆర్థిక సహాయం



**కోదాడ, జూలై 21 ( మీడియా టుడే)–:**

కాలేయ సమస్యతో ఇబ్బంది పడుతున్న చిన్నారి వడ్లమూడి దక్షిక కు జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు కారింగుల అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కోదాడ పట్టణంలోని గాంధీనగర్ లో నివాసం ఉంటున్న వడ్లమూడి దక్షిక కాలేయం సమస్యతో ఇబ్బంది పడుతుంది. చికిత్స కోసం 30 లక్షలు ఖర్చవుతాయని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన దక్షిక తల్లితండ్రులు వైద్యం చేపించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాతల సహాయం కోసం తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో సమస్యను తెలుసుకున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు చిన్నారి ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో సలిగంటి మురళి, పిడమర్తి గాంధీ, కుడుముల సైదులు, మరికంటి లక్ష్మణ్, వెన్నెబోయిన పూర్ణ చందర్ రావు,నజీర్,చెరుకుపల్లి శ్రీకాంత్, తోటపల్లి నాగరాజు, గంధం వెంకటనారాయణ, వాసు, సంపత్, పల్లపు శ్రీను, నజీర్,కోలా వెంకట్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటలైజేషన్‌తో ఎన్నికల వ్యవస్థ మరింత సమర్థవంతం: ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**నిర్మల్ కలెక్టరేట్:జూలై 21, 2026 (మీడియా టుడే)**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ మీద రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో వెనుకబడి ఉన్న జిల్లాలలో ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లాల వారిగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రగతి వివరాలు సమీక్షించారు. వారంలోగా అన్ని జిల్లాల ఎస్ఐఆర్ ప్రక్రియ 90 శాతానికి చేరుకోవాలని, వీలైనంత త్వరగా ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని చెప్పారు. ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారములో ఆధార్ నంబరు నమోదు చేయడం కేవలం ఐచ్చిక మాత్రమే అని, తప్పనిసరి కాదని వివరించారు. కలెక్టర్లంతా ప్రక్రియ పూర్తయ్యే వరకు పర్యవేక్షణ ఉంచాలని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### -సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 21 :** ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంగళవారం నాడు హైదరాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులు మహిళలు కాంగ్రెస్ నాయకుల షోరూమ్ ల నుండి స్కూటీలు తీసుకెళ్లాలని మాట్లాడిన మాటకు కట్టుబడి ఉన్నానని అలాగే కాంగ్రెస్ నేతల మెడల నుంచి బంగారు గొలుసులు తీసుకువెళ్లాలని మాటకు కూడా కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ కేవలం రాజకీయ పబ్బం కోసం మాత్రమే మాట్లాడుతున్నాడని దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని తాను చేసిన అభివృద్ధి పనులపై అదే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని అప్పుడు ఎవరు దొంగలని బయట పడుతుందో తెలుస్తుందని తప్పు చేసిన వారు ఎవరో ఏసీబీ వంటి సంస్థలకు అడుగుతే తెలుస్తుందని విద్యార్థులకు ఫీజుల బకాయిలు చెల్లించమంటే సాకులు చెబుతూ రాజకీయ ఉపన్యాసాలు ఇస్తూ కాలం వెళ్ళదిస్తున్నారని నిన్న ప్రజా ప్రతినిధులు గుర్తు రాలేవా అధికార పార్టీ నాయకుల ముసుగులో ప్రతిపక్ష నాయకులు ఎన్నో ముట్టడి చేయమనడం దానికి మీరు మద్దతు తెలుపడం రాజ్యాంగ విలువలు ఉన్నట్లా లేనట్లా ఈ తెలంగాణ ప్రభుత్వంలో మీ పార్టీ నేతల ప్రశ్నించుకుంటున్నారని ఎవరి పై కూడా ప్రత్యక్షంగా నాకు పగా ప్రతీకారాలు లేవని ఇంటి వరకు వస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదని రాజకీయంగా అభివృద్ధి పై ఎక్కడికైనా చర్చకు సిద్ధమని జిల్లా పెద్దలు మహేష్ కుమార్ గౌడ్ చర్చకు వస్తే మాట్లాడుతానని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు.

# హెల్మెట్ లేకుంటే బ్యాంక్ నుంచి తీసుకెళ్లండి!

### ఉప్పల్ రింగ్‌రోడ్డులో 'హెల్మెట్ బ్యాంక్' ప్రారంభం

### 24 గంటల పాటు ఉచిత వినియోగం.. చలానాలు కాదు, ప్రాణాల రక్షణే లక్ష్యం

**ఉప్పల్, జూలై 21 ( మీడియా టుడే ప్రతినిధి):** హెల్మెట్ ధరించకుండా వచ్చే ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్ అందించి, వారిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు సోమవారం ఉప్పల్ రింగ్‌రోడ్డులో 'హెల్మెట్ బ్యాంక్'ను ప్రారంభించారు. మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్–2 డీసీపీ వి. శ్రీనివాసులు పర్యవేక్షణలో, ఉప్పల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ బ్యాంక్ నుంచి ఎలాంటి రుసుము చెల్లించకుండా 24 గంటల పాటు హెల్మెట్ తీసుకుని వినియోగించుకోవచ్చు. అనంతరం స్వంతంగా హెల్మెట్ కొనుగోలు చేసి, తీసుకున్న హెల్మెట్‌ను 24 గంటల్లోపు తిరిగి బ్యాంక్‌కు అందజేయాల్సి ఉంటుంది. చలానాలు విధించడం కంటే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించే అలవాటు పెంపొందించి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ ధరించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు జి. నాగరాజు, గోవర్ధన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. హెల్మెట్ ధరించండి.. మీ ప్రాణాలను కాపాడుకోండి" అంటూ వాహనదారులకు అవగాహన కల్పించారు.




# హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు దుర్మరణం

### కల్హేర్‌లో ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,జూలై 21.**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, రోడ్డు పరిస్థితి, వాహనం వేగం, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను సమగ్రంగా విచారించి, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లా దెగ్లూర్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు వీఎ–06–ఛాచీ–7306 నంబర్ గల స్కార్పియో వాహనంలో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయలుదేరారు. సోమవారం తెల్లవారుజామున సుమారు 4.15 గంటల సమయంలో కల్హేర్ మండలం బాచేపల్లి గ్రామ సమీపంలోని ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్ వద్ద జాతీయ రహదారి–161పై ప్రయాణిస్తుండగా, డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో స్కార్పియో డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం హైవేను దాటి సర్వీస్ రోడ్డుపైకి దూసుకెళ్లి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో మహమ్మద్ షామీన్ బేగం (50), మహమ్మద్ అనాబియా తస్కీం (4) ఘటన స్థలంలోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మహమ్మద్ నదీమ్ (32)ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయాడు. మరో బాధితుడు మహమ్మద్ నవీద్ (28) తీవ్ర గాయాలతో సంగారెడ్డిలోని వెల్‌నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ ఘటనపై కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రమాదానికి గల అసలు కారణాలను శాస్త్రీయంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని దర్యాప్తు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వాహనదారులకు పలు సూచనలు చేశారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్లనే చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు తగినంత విశ్రాంతి తీసుకుని, అలసటతో డ్రైవింగ్ చేయకుండా అప్రమత్తంగా వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా విలువైన ప్రాణాలను బలితీసుకుంటుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వఆసుపత్రి,గురుకుల పాఠశాలలోనెలకొన్నసమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఐద్వా,డివైఎఫ్ఐ నాయకుల డిమాండ్




**నేలకొండపల్లిజూలై 21 మీడియా టుడే ప్రతినిధి**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నేలకొండపల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని .ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు,ఐద్వా పాలే డివిజన్ అధ్యక్షురాలు బెల్లం లక్ష్మి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే కేంద్రంగా ఉండాలని,కానీ ప్రస్తుతం వైద్య సిబ్బంది కొరత, అవసరమైన మందుల లభ్యత, ఎక్స్రే సౌకర్యం,పరికరాల కొరత,రోగులకుమౌలిక సదుపాయాల లోపం వంటి అనేక సమస్యలుప్రజలను ఇబ్బందులకుగురి చేస్తున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రే ప్రధాన ఆధారం కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఖాళీగా ఉన్నపోస్టులను భర్తీ చేసి, అన్ని రకాల మందులు,పరీక్షల సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న సమస్యలను వివరించిఇన్ చార్జివైద్యాధికారికి వినతిపత్రం అందజేసి, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. ఐదు మండల కార్యదర్శి బలుసు ప్రమీల డివైఎఫ్ఐ మండల కార్యదర్శి లోడుగు శ్రీను మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పరిశుభ్రమైన తాగునీరు, పోషకాహారం, మరుగుదొడ్లు,భద్రత, వైద్య సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించి,విద్యకు అనుకూలమైనవాతావరణాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునిప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కమిటీ సభ్యులు ముల్లంగి లక్ష్మి, సైదమ్మ, రజిని,డీవైఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు బొడ్డు సిల్వరాజ్ మండల కమిటీ సభ్యులు దేగల హరి, ఉదయ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ఘన సన్మానం



**నిర్మల్: సారంగాపూర్ మండలం జూలై 21 2026**

సారంగాపూర్ మండలం వివేకానంద పాఠశాల పూర్వ విద్యార్థి, నీట్ (బీజుజు) పరీక్షలో ప్రతిభ కనబరిచిన సుమిత్‌ను పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పదవ తరగతి వరకు ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన సుమిత్‌కు జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ, సుమిత్ సాధించిన విజయం నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. అనంతరం సుమిత్ మాట్లాడుతూ, తాను సాధించిన విజయానికి ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం ఎంతో దోహదపడిందని చెప్పాడు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ సముద్రాల గీత, ప్రిన్సిపాల్ ఉషారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

బుధవారం, జూలై 22, 2026

# పోలీసులు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి సిపి. సాయి చైతన్య



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 21 :**
పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టాలని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య సూచించారు. నగరంలోని బ్రిడ్జిగ్యాప్ హాస్పిటల్, ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్, మేఘన డెంటల్ హాస్పిటల్, లెజిట్ డయాగ్నొస్టిక్స్ వారి సౌజన్యంతో పోలీస్ శాఖ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్ను ఆయన ప్రారంభించారు. బాధ్యతాయుతమైన సేవ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండే అత్యంత బాధ్యతాయుతమైన సేవ అన్నారు. విధి నిర్వహణలో పోలీసులు అనేక రకాల శారీరక, మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారన్నారు. అసమయ భోజనం, నిద్రలేమి, నిరంతర విధులు, ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది. తమ ఆరోగ్యాన్ని కూడా విధి నిర్వహణలో భాగంగానే భావించి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ను ముందుగా గుర్తిస్తే సమర్థవంతంగా చికిత్స చేయగలిగే వ్యాధి అని సిపి. అన్నారు. అవగాహన లోపం, నిర్లక్ష్యం వల్ల చాలామంది ఆలస్యంగా వైద్యులను సంప్రదిస్తుంటారన్నారు. ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా చికిత్స విజయవంతం కావడమే కాకుండా ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చని చెప్పారు. అందుకే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రతిఒక్కరికీ ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రకాష్ యాదవ్, పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ సరళ, ఇందుర్ క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ అమర్ దీపిక, అనాలజిస్ట్ అరవింద్, కార్తీక్, ఆర్ఎంవో రవీంద్రనాథ్ సూరి, మేఘన డెంటల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆదిత్య తేజ, రిజర్వ్ ఇన్స్పెక్టర అడ్మిన్ ధరణి కుమార్, వెల్ఫేర్ సతీష్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపు**




**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: 21 జూలై.**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లుతో రైతులపై అదనపు భారం పడుతుందని, వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలను పెంచడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడితేనే ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవచ్చని స్పష్టం చేశారు. ఆగస్టు 10న నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు కొలిశెట్టి యాదగిరి రావు, చెరుకు ఏకలక్ష్మి, కొప్పుల రజిత,మేదర మెట్ల వెంకటేశ్వర రావు, శీలం శ్రీను, పల్లె వెంకట్ రెడ్డి, పోసనబోయిన హుస్సేన్, వట్టపు సైదులు, దండ వెంకటరెడ్డి, షేక్ సైదా, మిట్ట గనుపుల ముత్యాలు, దుగ్గి బ్రహ్మం, దేవరకొండ యాదగిరి, కడెం కుమార్, పందిరి సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, గుడిపురి వెంకటేశ్వర్లు, చెరుకు సత్యం,లింగారెడ్డి, నెమ్మాది లాజర్, దండ శ్రీనివాస్ రెడ్డి, శివ కృష్ణ, వజ్జా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా:జూలై 21, 2026 (మీడియా టుడే )**




జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, కలెక్టర్ మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్య పనులు కొనసాగించాలని అన్నారు. వర్షాకాలం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ లు రవి బాబు, సుందర్ సింగ్, యాదయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ మరిచారా ఇక చింత అవసరం లేదు!

**ఉప్పల్ రింగ్‌రోడ్డులో వినూత్నంగా ‘హెల్మెట్ బ్యాంక్’ ప్రారంభం**

**24 గంటల పాటు ఉచితంగా హెల్మెట్.. రేపే తిరిగి ఇవ్వాలి**

**చలానాలు కాదు.. ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాలన్నదే ట్రాఫిక్ పోలీసుల లక్ష్యం**



**ఉప్పల్, జూలై 21 ( మీడియా టుడే ప్రతినిధి):**
రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే అలవాటును పెంపొందించేందుకు ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్-2 డీసీపీ వి. శ్రీనివాసులు పర్యవేక్షణలో, ఉప్పల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ రింగ్‌రోడ్డులో లి‘హెల్మెట్ బ్యాంక్’లిను ప్రారంభించారు. హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులు ఎలాంటి రుసుము చెల్లించకుండా 24 గంటల పాటు హెల్మెట్‌ను ఉచితంగా తీసుకుని వినియోగించుకోవచ్చు. అనంతరం వారు స్వంతంగా హెల్మెట్ కొనుగోలు చేసి, తీసుకున్న హెల్మెట్‌ను 24 గంటల్లోపు హెల్మెట్ బ్యాంక్‌కు తిరిగి అందజేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, చలానాలు విధించడమే తమ లక్ష్యం కాదని, ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో తలకు తగిలే తీవ్ర గాయాల నుంచి రక్షణ కల్పించేది హెల్మెట్ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు స్వీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ హెల్మెట్ బ్యాంక్ ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించి, హెల్మెట్ వినియోగాన్ని నిత్య అలవాటుగా మార్చడమే లక్ష్యమని వివరించారు. అనంతరం వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ “ట్రాఫిక్ నిబంధనలు పాటించండి... హెల్మెట్ ధరించండి... మీ ప్రాణాలను కాపాడుకోండి” అని విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు జి. నాగరాజు, గోవర్ధన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని పలువురు వాహనదారులు అభినందిస్తూ, రోడ్డు భద్రతకు ఇది ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

# భారీ వర్షంలో సైతం చలో కలెక్టరెట్ ముందు జర్నలిస్టులు నిరసన

**అక్రిడిటేషన్ కార్డుల జాప్యంపై ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ..**

**అర్హులందరికీ వెంటనే అక్రిడి టేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్..**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 21**
అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యానికి నిరసనగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిఖజెజి–ఎ143) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన “చలో కలెక్టరేట్” కార్యక్రమం భారీ విజయాన్ని సాధించింది. జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు నాయకత్వంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ, అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయకుండా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయాణ సౌకర్యాలు, ఇతర అధికారిక గుర్తింపు ప్రయోజనాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల్లో బస్సు పాస్‌ను ఆరుసార్లు రెన్యువల్ చేయించుకోవాల్సిన దుస్థితి రావడం తెలంగాణ జర్నలిస్టు సమాజాన్ని అవమానించే చర్యేనని మండిపడ్డారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం భారీ వర్షంలోనూ రోడ్డెక్కాల్సిన పరిస్థితి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఏమాత్రం మంచిది కాదని హెచ్చరిస్తూ, ప్రభుత్వం ఇకనైనా స్పందించి అర్హులందరికీ వెంటనే పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా జరుగుతున్న విషయం తెలుసుకున్న కలెక్టరేట్ అధికారి అక్కడికి చేరుకుని నాయకుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ సందర్భంగా “జై తెలంగాణ... జై జై తెలంగాణ”, “జోహార్ తెలంగాణ జర్నలిస్టు అమరవీరులు”, “వుయ్ వాంట్ జస్టిస్”, “అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి” అంటూ జర్నలిస్టులు నినాదాలు చేయడంతో కలెక్టరేట్ ప్రాంతం మారుమోగింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్టూరులో అనుమానాస్పద డీఏపీ పట్టివేత

**ఫోన్ చేసినా స్పందన లేదు.. మండలంలో ఏవో ఉన్నారా..? రైతుల ఆగ్రహం**

**200 బస్తాలు స్వాధీనం.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**




**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 21:**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామంలో అనుమానాస్పద డీఏపీ ఎరువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైతుల నుంచి అందిన సమాచారంతో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. డీసీఎం వాహనం (నంబర్: టీఎస్ 05 యు ఈ 6751)లో తరలిస్తున్న సుమారు 200 డీఏపీ బస్తాలను స్వాధీనం చేసుకుని చిన్నంబావి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రైతుల కథనం ప్రకారం, గద్వాల––కర్ణాటక ప్రాంతం నుంచి తెచ్చిన డీఏపీ నాణ్యతపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో ఎరువులు అసలైనవా, నకిలీవా అనే సందేహంతో వ్యవసాయ, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారిని ఏడి వివరణ కోరగా, డీసీఎం వాహనం పట్టుబడిన విషయం వాస్తవమేనని తెలిపారు. డీఏపీ నమూనాలను సేకరించి నిర్ధారణ పరీక్షల కోసం ల్యాబ్ ప్రయోగశాలకు పంపినట్లు చెప్పారు. పరీక్షల ఫలితాలు వచ్చిన అనంతరం పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, మండలంలో నకిలీ ఎరువుల సరఫరాపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు.

**స్పందించని మండల అధికారి డాకేశ్వర్ గౌడ్**

మండల వ్యవసాయ అధికారి (ఏవో ) డాకేశ్వర్ గౌడ్‌కు పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లభించలేదని రైతులు, విలేకరులు పేర్కొన్నారు. అలాగే మండలంలోని ఎరువుల దుకాణాల లైసెన్సులు, విక్రయాల పర్యవేక్షణ, ధరల నియంత్రణ వంటి అంశాల్లో స్పష్టత లేకపోవడంతో అక్రమాలకు అవకాశం కలుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం డీఏపీ బస్తాను రూ.1,550కు విక్రయిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. నాణ్యమైన ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని, నకిలీ ఎరువుల విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి - అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, జూలై 21**
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. ముందుగా జిల్లాల వారిగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రగతి వివరాలు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో వెనుకబడి ఉన్న జిల్లాలలో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు వారంలోగా అన్ని జిల్లాల ఎస్ఐఆర్ ప్రక్రియ 90 శాతానికి చేరుకోవాలని, వీలైనంత త్వరగా ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారములో ఆధార్ నంబరు నమోదు చేయడం కేవలం ఐచ్ఛిక మాత్రమే అని, తప్పనిసరి కాదని వివరించారు. కలెక్టర్లంతా ప్రక్రియ పూర్తయ్యే వరకు పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు.

**80 శాతం పూర్తి..**

జిల్లాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ 80 శాతం పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ ఆర్ఓలు, ఏఈఆర్ఓలు తమ పరిధిలో పర్యవేక్షణ చేయాలని, రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా మీటింగులు పెట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్లు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలి

## జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , జూలై 21

: ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షణ లో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మంగళవారం రోజున తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వివిధ సమస్యల తో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులను అధికారులు బాధ్యతగా చట్టపరిధిలో పరిష్కరించాలని సూచించారు.సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని తెలిపారు.స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని,శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం.జరుగుతుందన్నారు. ఎస్పి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి ఐ నాగేశ్వరరావు, ఎస్ఐ లు ఉపేంద్ర చారి, మల్లేష్ , సిబ్బంది ఉన్నారు.

## శాంతియుత నిరసనకారులతో నిర్మాణాత్మక చర్చలకు బదులుగా

# పోలీసులు దౌర్జన్యం చేయడం అత్యంత విచారకరం"

## -ప్రొఫెసర్ సలీం ఇంజనీర్ ఉపాధ్యక్షుడు జమాత్ -ఏ -ఇస్లామిక్ హింద్.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
దేశ విద్యా వ్యవస్థలో కొనసాగుతున్న సంక్షోభానికి నిరసనగా జంతర్ మంతర్ సమీపంలో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు, యువతపై బలప్రయోగం జరిగినట్లు వచ్చిన వార్తలను జమాత్–ఎ–ఇస్లామీ హింద్ (జేఐహెచ్) ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ సలీం ఇంజనీర్ తీవ్రంగా ఖండించారు. నిరసనకారులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం, నిర్బంధం వంటి చర్యలు శాంతియుత సమావేశం, ప్రజాస్వామ్య నిరసన తెలిపే రాజ్యాంగ హక్కుకు విరుద్ధమని ఆయన అన్నారు. మీడియాతో ఒక ప్రకటనలో ప్రొఫెసర్ సలీం ఇంజనీర్ మాట్లాడుతూ, "శాంతియుత నిరసనకారులతో నిర్మాణాత్మక చర్చలకు బదులుగా పోలీసులు దౌర్జన్యం చేయడం అత్యంత విచారకరం. ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వం తన యువత గొంతుకు బారికేడ్లు, టియర్ గ్యాస్, లాఠీఛార్జ్, సామూహిక నిర్బంధాలతో కాకుండా, చర్చలు, సానుభూతితో స్పందించాలి. విద్యా న్యాయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువ పౌరులపై బలప్రయోగం చేయడం దురదృష్టకరమైన సందేశాన్ని పంపుతుంది, ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది" అని అన్నారు.యువతరం కనబరిచిన నిబద్ధతను ప్రశంసిస్తూ, ఆయన ఇలా అన్నారు, "వేలాది మంది యువత పాల్గొనడం, దేశ విద్యా వ్యవస్థ భవిష్యత్తు పట్ల భారతదేశ యువత నిబద్ధతతో ఉందని నిరూపిస్తోంది. పారదర్శకత, నిష్పక్షపాతత, జవాబుదారీతనం పట్ల వారికున్న శ్రద్ధ ప్రశంసనీయం. యువత ఉదాసీనతకు బదులుగా ప్రజాస్వామ్య మార్గాల ద్వారా ప్రజా సమస్యలలో పాలుపంచుకోవడం ప్రోత్సాహకరంగా ఉంది. అదే సమయంలో, నిరసనకారులందరూ తమ ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగించాలని, అన్ని పరిస్థితులలోనూ సంయమనం పాటించాలని, అత్యున్నత క్రమశిక్షణ, అహింసా ప్రమాణాలను నిలబెట్టాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఎందుకంటే, శాంతియుత, సూత్రబద్ధమైన ఉద్యమాలకు అధిక నైతిక బలం, ప్రజా మద్దతు లభిస్తాయి."నిరసన చేస్తున్న విద్యార్థుల ప్రతినిధులతో తక్షణమే అర్థవంతమైన చర్చలు ప్రారంభించాలని, పోలీసుల దురాగతాలపై వచ్చిన నివేదికలపై నిష్పక్షపాత విచారణకు ఆదేశించాలని, మితిమీరిన బలప్రయోగం జరిగిన చోట జవాబుదారీతనం ఉండేలా చూడాలని, పరీక్షలపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించి, సంస్థాగత పారదర్శకతను బలోపేతం చేసే సమగ్ర విద్యా సంస్కరణలను చేపట్టాలని ప్రొఫెసర్ సలీం ఇంజనీర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



సమాజంలోని అన్ని వర్గాలకు విజ్ఞప్తి చేస్తూ ఆయన ఇలా అన్నారు, "విద్యా న్యాయం అనేది రాజకీయా కరించ కూడని జాతీయ సమస్య. పాత విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, పునర్నిర్మించడం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, పౌర సమాజ సంస్థలు చేస్తున్న ఈ న్యాయమైన పోరాటానికి జమాత్–ఎ–ఇస్లామీ హింద్ పూర్తి సంఘీభావం తెలుపుతుంది. పార్లమెంట్ సభ్యులు, ప్రతిపక్ష పార్టీలు మరియు వివేకవం తులైన పౌరులందరూ విద్యార్థుల న్యాయమైన ఆకాంక్షలకు గట్టిగా అండగా నిలవాలని, నిష్పక్షపాత, సమగ్రత మరియు సమాన అవకాశాలపై ఆధారపడిన విద్యా వ్యవస్థను నిర్మించడానికి కలిసి పనిచేయాలని మేము కోరుతున్నాము. మన దేశ భవిష్యత్తు దాని సంస్థలపై యువతకు ఉన్న విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది, మరియు ఆ విశ్వాసాన్ని న్యాయం, జవాబుదారీతనం మరియు అర్థవంతమైన సంస్కరణల ద్వారా మాత్రమే పునర్నిర్మించగలము."

# మామిడిపల్లి క్షత్రియ మహిళల బోనాలు

## -పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, నైవేద్యం - బోనాలతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 21 :** ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి గ్రామ క్షత్రియ మహిళ మండలికి చెందిన మహిళలు మంగళవారం బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసారు. ఆర్మూర్ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో లోని క్షత్రియ భవన్ నుంచి దాదాపు 65 మంది మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. మామిడిపల్లిలో నున్న గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. అనంతరం బోనాలతో ఊరేగింపుగా పెద్దమ్మ తల్లి ఆలయం వరకు డప్పులు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. మామిడిపల్లి గ్రామస్తులు, క్షత్రియ కులస్తులు అందరికి సల్లంగా చూడాలని, వర్షాలు బాగా కురవాలని గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో మొక్కారు. అనంతరం పెద్దమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో నైవేద్యాన్ని సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలందరూ సామూహిక భోజనాలు చేసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రముఖ మహిళా న్యాయవాది, క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర మహిళా మండలి ఉపాధ్యక్షురాలు సంగీత ఖాందేష్ హాజరయి బోనాలెత్తుకున్నారు. ఈ కార్యక్రమములో మామిడిపల్లి గ్రామ క్షత్రియ సమాజ్ అధ్యక్షులు ఖాందేష్ సుదర్శన్, కార్యదర్శి అల్జాపూర్ రాజేష్, క్షత్రియ మహిళా మండలి సభ్యులు ఇంద్ర, విజయ, గంగా మణి, సుజాత, రేఖ, వాణి, విమల్, శోభ, లలిత, సరస్వతి, జెస్సు లలిత, మంజుల, రూప, శ్వేత, గౌతమి, కవిత, వాణి, లత, గీత, సునీత తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు సామాజిక విలువలు

## రైతు కష్టాలను ప్రతిబింబించిన చిన్నారులు - జాగృతి విద్యా విహార్ హైస్కూల్‌లో వినూత్న కార్యక్రమం

## - విద్యార్థుల సేవాభావాన్ని అభినందించిన యాజమాన్యం

**జగిత్యాలమీడియా టుడే జూలై 21**
నేటి విద్యావ్యవస్థ మార్కులు, ర్యాంకులకే పరిమితమవుతున్న తరుణంలో, జగిత్యాల జాగృతి విద్యా విహార్ హైస్కూల్ యాజమాన్యం విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక విలువలు, ప్రకృతి పరిరక్షణ, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించేలా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు రైతుల కష్టాలను ప్రతిబింబించేలా ప్రదర్శన నిర్వహించారు. అనావృష్టి కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరించారు. అనంతరం మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ వరుణ దేవునికి సామూహిక ప్రార్థనలు చేశారు.అమాయకత్వానికి ప్రతిరూపాలైన చిన్నారుల నిష్కల్మషమైన ప్రార్థనలు, ప్రకృతి పట్ల వారి ప్రేమ, రైతుల పట్ల ఉన్న అభిమానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సేవాభావం, ప్రకృతి పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంపొందించే దిశగా జాగృతి విద్యా విహార్ హైస్కూల్ చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా రైతు కష్టాలను హృదయానికి హత్తుకునేలా ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్




జంగిలి తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జంగిలి రమ పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించి, ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## - జూలై 23 వరకు దరఖాస్తుల స్వీకరణ -- 24న ఇంటర్వ్యూలు.

## - ఇంగ్లీష్, కెమిస్ట్రీ, కామర్స్ సహా ఆరు విభాగాల్లో ఖాళీలు.

**మణుగూరు, జూలై 21 (మీడియా టుడే):**
మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక (గెస్ట్ లెక్చరర్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య తెలిపారు.కళాశాలలో ఇంగ్లీష్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, కామర్స్, పొలిటికల్ సైన్స్ విభాగాల్లో ఒక్కో గెస్ట్ లెక్చరర్ పోస్టు చొప్పున మొత్తం ఆరు ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు.సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలని, అలాగే నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలు కలిగిన వారికి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలు, వాటి జిరాక్స్ ప్రతులను జూలై 23 సాయంత్రం 4




గంటలలోపు మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.గెస్ట్ లెక్చరర్ పోస్టుల ఎంపిక కోసం జూలై 24 ఉదయం 11 గంటలకు కొత్తగూడెంలోని ఎస్.ఆర్. ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పేపర్ లీకేజీలను అరికట్టలేక, న్యాయం కోరిన విద్యార్థి-యువతపై లాఠీచార్జ్ చేస్తున్న చేతకాని బీజేపీ ప్రభుత్వం

## - ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**




గత 12 సంవత్సరాల కాలంలో దాదాపు 100కు పైగా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీలు చోటుచేసుకుని లక్షలాది మంది విద్యార్థుల, యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు న్యాయం కోరుతున్న విద్యార్థి, యువతపై దమనకాండకు పాల్పడుతోందని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ తీవ్రంగా విమర్శించారు.నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనపై న్యాయ విచారణ జరిపి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.దేశంలోని విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని, వారి హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం కొనసాగుతుందని సాయికుమార్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో దేశంలో ఎక్కడ విద్యార్థులకు, యువతకు అన్యాయం జరిగినా అక్కడ యువజన కాంగ్రెస్ ముందుండి పోరాటం చేస్తుందని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వేజెండ్ల సాయికుమార్ స్పష్టం చేశారు.

# ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులుదాడి అమానుషం

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు

**నేలకొండపల్లి జూలై 21 మీడియా టుడే ప్రతినిధి**




దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులు చేసిన దాడి అమానుషమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.నీట్ పేపర్లీకేజీపైదేశవ్యాప్తంగా విద్యార్థులు యువకులు చేపట్టే ఉద్యమంలో భాగంగా ఢిల్లీలో శాంతితంగానిరసనచేపడుతున్న విద్యార్థులపై పోలీసులు లాటిఛార్జ్ చేయడం బాధాకరమన్నారు.లాటి దెబ్బలతోవిద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరనీ.ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు అండగా నిలుస్తుందనితెలియజేశారు.నీట్ పేపర్ లీకేజ్ పై సరైన దర్యాప్తు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలుచేపడతామన్నారు...

# పాలకీడు నూతన పోలీస్ స్టేషన్ భవన పరిశీలన

## సీఐ గజ్జె చరమందరాజు



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: 21 జూలై,**
పాలకీడు మండల ప్రజలకు మరియు శాంతి భద్రతల పరిరక్షణకు ఇది ఎంతో శుభపరిణామం. నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సంబంధించి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు హుజూర్ నగర్ సీఐ స్థానిక ఎా × గారితో కలిసి పోలీస్ స్టేషన్ కొరకు ప్రతిపాదిత స్థలాన్ని మరియు భవన డిజైన్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో, రెండు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల రూపాయల (?2.38 కోట్లు) అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ నూతన పోలీస్ స్టేషన్ భవనంతో పాలకీడు మండల ప్రజల సుదీర్ఘకాల నిరీక్షణ ఫలించబోతోంది.ఆధునిక వసతులతో, విశాలమైన రెండు ఎకరాల ప్రాంగణంలో నిర్మించబోయే ఈ నూతన పోలీస్ స్టేషన్ భవనం అందుబాటులోకి వస్తే మండలంలో పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువవు తాయని, శాంతిభద్రతలు మరింత మెరుగ్గా అమలు జరుగుతాయని ఈ అక్టోబర్ నెలలో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం జరిపేలా ప్రణాళికా సిద్ధం చేసినట్టు హుజూర్ నగర్ సీఐ తెలియజేయండశీ జరిగినది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పెరుగుతున్న వైరల్ ఫీవర్.. తస్మాత్ జాగ్రత్త.

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 21**



వాతావరణ మార్పుల కారణంగా రాష్ట్రంలో వైరల్ ఫీవర్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయని వైద్యులు తెలిపారు. ఇటీవల వర్షాల నేపథ్యంలో దోమల వ్యాప్తి అధికమవడంతో జ్వరాలు, దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి లక్షణాలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోందన్నారు.వైరల్ ఫీవర్‌ను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని మెదక్ ప్రముఖ డాక్టర్ శివ దయాల్ సూచించారు. ముఖ్యంగా 103--104 డిగ్రీల వరకు జ్వరం, తీవ్ర తలనొప్పి, ఒంటినొప్పులు, అలసట, కండరాల నొప్పులు, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవాలని పేర్కొన్నారు.వైరల్ ఫీవర్ బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, నిల్వ నీరు ఉండకుండా చూడడం, మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటిని తాగడం, పోషకాహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం అవసరమన్నారు.జ్వరం వచ్చినప్పుడు స్వయంగా మందులు వాడకుండా వైద్యుల సలహాతోనే చికిత్స పొందాలని, పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

**మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో 100 శాతం ఓటరు మ్యాపింగ్ పూర్తి చేసిన బూత్ లెవల్ ఏజెంట్ల(బిఎల్ఎల)ను ప్రత్యేకంగా అభినందించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా బిఎల్ఎలకు ప్రోత్సాహకంగా నగదు బహుమతిని స్థానిక మండల పార్టీ కార్యాలయంలో అందజేశారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వం పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువేయాలని కార్యకర్తలకు సూచించారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, బిఎల్ఎలు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు పాల్గొన్నారు.

# శీతల భవాని వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 21:**
రాయికల్ మండలం దావనపల్లి గ్రామంలో మంగళవారం శీతల భవాని పండగ ఘనంగా నిర్వహించారు. వర్షాలు ఎక్కువగా పడాలని...పంటలు సమృద్ధిగా పండాలని... ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని అమ్మ వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా పెద్దమనిషి హంజరీయా నాయక్, సర్పంచ్ మాలావత్ ప్రసాద్, ఉప సర్పంచ్ బానోత్ రవీందర్, యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని విగ్రహా ఆవిష్కరణ



**రాయికల్-మీడియా టుడే-జూలై 21:**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గంగాదేవి పార్కులో శ్రీకృష్ణుని విగ్రహాన్ని మంగళవారం కాటిపల్లి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ సొంత ఊరుకు తన వంతుగా ఎంతో కొంత సహాయం చేసే భాగ్యం కలిగిందని....తన తండ్రి లింబాద్రి గౌడ్ జ్ఞాపకార్థం పార్కులో శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహాన్ని పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పకృతి ప్రేమికుడు సత్యం గౌడ్, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, కార్యదర్శి తోట రాజేష్,, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల ఆధార్ ఈ-కేవైసీని నెలాఖరులోగా పూర్తి చేయాలి: MRO విజయకాంత్ రావు




**నిర్మల్:సారంగాపూర్ జూలై 21 2026 ( మీడియా టుడే)**
సారంగాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం చౌక ధరల దుకాణాల (రేషన్ షాపుల) నిర్వాహకులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దార్ బి. విజయకాంత్ రావు అధ్యక్షత వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.రేషన్ కార్డుదారుల ఆధార్ ధ్రువీకరణ (ఈ-కేవైసీ) ప్రక్రియను ఈ నెలాఖరులోగా వంద శాతం పూర్తి చేయాలని ఆయన నిర్వాహకులను ఆదేశించారు. ఆధార్ ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, రేషన్ డీలర్లు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట నర్సయ్య, చౌక ధరల దుకాణాల సంఘం అధ్యక్షుడు నారాయణ రెడ్డి, రేషన్ డీలర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజు గౌడ్ సన్మానించిన ఈరవత్రి రాజశేఖర్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 21 :**



ఆర్మూర్ పట్టణానికి చెందిన రాజు గౌడ్ ను ఈ ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు గౌడ్ చేపట్టిన సైకిల్ యాత్ర కొన్ని వేల కిలోమీటర్లు పూర్తి చేయడం సాహసోపేతం అని అభినందించారు. ధర్మకార్యాన్ని ప్రజలకు పరిచయం చేస్తూ విశ్వవ్యాప్తం చేసేందుకు తాను చేస్తున్న శ్రమ ఆర్మూర్ పట్టణానికే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు కె.వి.ఆర్ రామ్ చందర్, బ్యాంకు నవీన్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బార్ పరీక్షలలో మోటకొండూర్ మండల వాసి ప్రతిభ

**మీడియా టుడే, జూలై21/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామానికి చెందిన గంధమల్ల కరుణాకర్ ఇటీవలే భారత దేశ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారికంగా విడుదల చేసిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ ఫలితాల్లో జాతీయస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించి తెలంగాణ హైకోర్టులో శాశ్వత హైకోర్టు అడ్వకేట్ గా నియమితులయ్యారు .వారికి పలువురు జ్యూడిషియల్ ఉన్నత అధికారులు, గ్రామస్తులు,మిత్రులు అభినందనలు తెలిపారు.

# హజ్ యాత్రికులకు స్వాగతం చెప్పేందుకు వెళ్తూ ఘోర ప్రమాదం

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి**

**బాచేపల్లి సమీపంలో స్కార్పియో బోల్తా.. చిన్నారి సహా ముగ్గురు దుర్మరణం.. ఒకరికి తీవ్ర గాయాలు..**

**ఘటనాస్థలిని పరిశీలించిన ఎస్పీ పారితోష్ పంకజ్**



**నారాయణఖేడ్, జూలై 21:**
హజ్ యాత్ర ముగించుకుని వస్తున్న బంధువులకు స్వాగతం పలికేందుకు శంషాబాద్ విమానాశ్రయానికి వెళు _న్న కుటుంబ సభ్యులను ఘోర రోడ్డు ప్రమాదం కబళించింది. సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం బాచేపల్లి సమీపంలోని నాందేడ్--హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్--161)పై మంగళవారం తెల్లవారుజామున స్కార్పియో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లా దేగూర్‌కు చెందిన షామీన్ బేగం (50), అనాబియా (4), నదీమ్ (30), నవీద్ (25) స్కార్పియో వాహనం (ఎంహెచ్-26-ఏఎన్-7306)లో శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరారు. బాచేపల్లి సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకోగానే వాహనం అతివేగంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొడుతూ సర్వీస్ రోడ్డును దాటి రహదారి పక్కనున్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో షామీన్ బేగం (50), అనాబియా (4) అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన నదీమ్ (30) ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. నవీద్ (25) తీవ్ర గాయాలతో సంగారెడ్డిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతి చెందిన ముగ్గురూ ఒకే కుటుంబానికి చెందినవారని పోలీసులు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే జాతీయ రహదారి అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మృతుల బంధువులు మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి చేరుకున్నారు. మరో వాహనంలో ఐదుగురు బంధువులు ప్రయాణిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఘటనాస్థలిని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కల్హేర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షోభంలో విద్యారంగం

**మండలంలో 14 పాఠశాలలను మూసివేతను విరమించుకోవాల.**

**గిరిజన ఆదివాసి విద్యార్థులకి విద్య అందని ద్రాక్ష.**

**సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధం సైదులు.**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 21):**
ప్రభుత్వ విద్యా రంగంలో సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది డిటి నజీర్ కి అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్ధశీ సైదులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యారంగం బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకి అందని ద్రాక్ష లాగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అచ్చంపేట మండలం లో గిరిజన తండాలో 14 పాఠశాలలు మూసివేశారని వారు ఆరోపించారు. వాటిలో నక్కెర్లపెంట. దర్శన్ గడ్డ. వంక మూతి తండా, పెద్ద వాగు తండా, కుర్ర తండా, కేశవ తండా, దుబ్బ తండా, మర్లపాడు తండా ఇలా పూర్తిస్థాయిలో తండాలలో బడిని బందు చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల మరియు ఆదివాసి విద్యార్థులకి విద్య అనేది పూర్తిస్థాయిలో అందనీ దాక్షలాగా మారిందని వారు అన్నారు.ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తామని చెప్తూ మరోపక్క మూసి వేసే పనిలో ముందుందని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలైన విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్య అందకుండా చేయాలని కంకణం కట్టుకుందని వారు గుర్తు చేశారు.ప్రభుత్వారంగం విద్యాసంస్థలను కాపాడుకోవాలని వారు గుర్తు చేశారు ప్రస్తుతం ఉన్న పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి టీచర్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు తక్షణమే డిప్యూటేషన్లను రద్దుచేసి ఉన్న విద్యార్థులకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో వర్షాకాలం కురిస్తే పాఠశాలలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని వాటిని బాగు చేసి విద్యార్థులకు అందించాలని వారు కోరారు విద్యార్థులకి నాణ్యతమైన ఆహారం మెనూ ప్రకారం అందించాలని కోరారు తెలంగాణలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ బడులను మూసివేయాలని ఆలోచనలను మానుకొని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు లేకుంటే పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ సెక్రెటరీ రాములు, నాయకులు నాయకులు చరణ్, లక్ష్మణ్, ఇస్సాక్, మల్లేష్, గోపాల్ఓ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

**-జీవో 51 గ్రామ పంచాయతీ కార్మికుల జీవితాలు దుర్భరం.**

**-టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు.**




**మహబూబ్‌నగర్. జూలై21(మీడియా టుడే):-**
రాజాపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా మూడవ మహాసభలు ప్రారంభం. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా మూడవ మహాసభలు రాములు అధ్యక్షతన జరిగాయి.మహాసభల ప్రారంభ సూచికగా ముందుగా ఏఐటీయూసీ జెండాను సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు ఎగరవేశారు. ఏఐటీయూసీ అనుబంధ గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా మూడవ మహాసభలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థలో పారిశుద్ధ్య కార్మికులే కీలకమని గ్రామంలోని అపరిశుభ్రత మురికి మలినాలను, చెత్త చెదారాలు తొలగిస్తూ గ్రామాన్ని అద్దంలో తీర్చిదిద్దుతున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది జీవితాలు మాత్రం చాలీచాలని వేతనాలతో దుర్భరంగా మారాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 51 గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల జీవితాలకు మరణ శాసనాలుగా మారిందని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51ని సవరించాలని కోరారు.కనీస వేతనం 26వేలకు పెంచాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, జనాభా ప్రాతిపదికన అదనపు కార్మిక సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం అందించాలని, కార్మికులపై రాజకీయల జోక్యం, నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధనకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సురేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవర్ధన్,తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు కార్మికులు యాదయ్య,శ్రీను, సత్తయ్య, జావీద్, సోములు,రఘు, నారాయణ,చంద్రమ్మ, చంద్రమ్మ, జంగమ్మ, మంజుల,పెంటమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం హామీ పథకం పేరు మార్పు పై సమీక్ష సమావేశం.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 21):**




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిరేగ్స్) పేరును "వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ" (వీబి - జిరాంజి) అమలు చేసే అంశంపై సమీక్ష సమావేశంపైమంగళవారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి అచ్చంపేట, ఉప్పునుంతల మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మేటీలు తదితర అధికారులు హాజరయ్యారుఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ పథకం అమలులో పారదర్శకత, నాణ్యత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి పథకం ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సాంకేతిక లోపంతో చేజారిన ఫీజు రీయింబర్స్మెంట్.. విద్యార్థినికి అండగా ఎమ్మెల్యే పాయం

**పినపాక జూలై 21( మీడియా టుడే ):**



పినపాకమండలంలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన గాడుదుల దీక్షిత ఇంటర్‌లో 992 మార్కులు సాధించి, టీజీ ఈఏపీసెట్‌లో మంచి ర్యాంకుతో ఇంజినీరింగ్ సీటు పొందింది. అయితే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో జరిగిన సాంకేతిక లోపం కారణంగా ప్రభుత్వ కేటగిరీకి బదులుగా ప్రైవేట్ కేటగిరీలో నమోదు కావడంతో రూ.64 వేల ఫీజు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ విషయం తోగూడెం ఉపసర్పంచ్ అచ్చా నవీన్ ద్వారా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన ఈఏపీసెట్ కన్వీనర్‌కు సిఫార్సు లేఖ అందజేశారు. ఎమ్మెల్యే చొరవతో అధికారులు రీ-వెరిఫికేషన్ నిర్వహించి లోపాన్ని సరిదిద్దడంతో దీక్షితను తిరిగి ప్రభుత్వ కేటగిరీలో చేర్చారు.దీంతో ఫీజు రీయింబర్స్మెంట్‌కు మార్గం సుగమమైంది. తమ కుమార్తె చదువుకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు దీక్షిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇంటర్‌లో 992 మార్కులు సాధించిన దీక్షితను శాలువాతో సత్కరించి అభినందించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103